

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


మంగళవారం 14-10-2025 పేజీలు: 18


## నావల్ డాక్ యార్డ్ లో హనీ ట్రాప్ కలకలం..?

# తీయని ఉచ్చులో రక్షణ రహస్యాలు!!

● దేశ భద్రత రహస్యాలను శత్రుదేశానికి చేరవేస్తున్న ఉద్యోగి

● పాక్ మహిళా ఉచ్చులో నావల్ డాక్ యార్డ్ ఉద్యోగి..!
●ఫేస్ బుక్ ద్వారా పరిచయమైన మహిళకు ట్రాప్ అయిన కాంట్రాక్ట్ కార్మికుడు సహకారం అందించిన మరో కాంట్రాక్టర్ ఉద్యోగి ●సోషల్ మీడియా ద్వారా యుద్ధనౌకలు, సబ్ మెరైన్ల కదలికల సమాచారం ●అకౌంట్లలో నగదు లావాదేవీలు.. పాక్ కుట్రేనని అనుమానం ● ఇన్ఫార్మర్ల ద్వారా సమాచారం తెలుసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు ● మల్కాపురం పోలీసులతో కలిసి దాడులు● నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసిన పోలీసులు ●లావాదేవీలు,కాల్ డేటా పై అరా! ●క్షుణ్ణంగా దర్యాప్తు ప్రారంభించిన సీఐ గోలాగని అప్పారావు



( క్రైం బ్యూరో : మేజర్ న్యూస్ )

2వ పేజీలో

## సమాచార హక్కు చట్టంను నిర్లక్ష్యం చెయ్యవద్దు

సూర్య ఎఫెక్ట్

● జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశం

● సమాచార హక్కు చట్టం నిబంధనలు పాటించాలి



విశాఖ సిటీ, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్: సమాచార హక్కు చట్టం అమలులో అధికారుల అలసత్వం వలదని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరింద్ర ప్రసాద్ ఆదేశించారు.

తరువాయి 2లో




## బి.ఆర్.టి.ఎస్ రోడ్డు అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్: అడవివరం నుండి దారపాలెం బి ఆర్ టి ఎస్ రోడ్డులో పెండింగ్లో ఉన్న రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

(తరువాయి 2వ పేజీలో)


నాతయ్యపాలెం / గంభీరం

శివకాశి అయ్యన్ బాణాసంచా షోరూమ్

షీలానగర్: NH-5, మార్బుల్ షాప్ ఎదురుగా, నాతయ్యపాలెం, BHPV పోస్ట్, విశాఖపట్నం. Cell: 9848359617

అయ్యన్ గ్రీన్ క్రాకర్స్ అమ్మబడును.

AYYAN'S GREEN CRAKERS AVAILABLE

❖ COMPANY FRESH ITEM ❖ GENUINE RATES

BUNNY BRAND FANCY FIREWORKS

SIVAKASI'S Ayyan's FIRE WORKS

For Rates Visit: www.vizagayyan.in

NH-5, Opp. Marble Shop, Natayyapalem, SHEELANAGAR, Vizag-12.


## నగరంపాలెం భూములను పరిశీలించిన విశ్వవిద్యాలయ బృందం



2వ పేజీలో

## బియ్యం వాహనాల తనిఖీకి మూడు అంతర్గత చెక్పోస్టులు



■ అక్రమ బియ్యం రవాణాకి మొబైల్ రాపిడ్ కిట్లతో చెకింగ్

విశాఖ సిటీ, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్: బియ్యం వాహనాలను నిరంతరం తనిఖీ చేయడంకోసం మూడు అంతర్గత చెక్పోస్టులు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఆహార,

(తరువాయి 3వ పేజీలో)

# తీయని ఉచ్చు లో రక్షణ రహస్యాలు..

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



పైకి అందంగా కనిపించే చాలా మంది మోడలింగ్ కెరీర్ ఎంచుకుంటారు, లేదా సినిమాల్లోకి వెళ్తారు. కానీ కొంతమంది అమ్మాయిలు మాత్రం హనీట్రాప్ కెరీర్ ఎంచుకుంటారు. అలా ఓ పాకిస్థాన్ మహిళ..!! విశాఖ నావల్ డాక్ యార్డ్ లో టీడీ ఇంజనీరింగ్ కంపెనీలో వెల్డర్ గా పనిచేస్తున్న వ్యక్తిని ముంచేసింది.విశాఖ నావల్ డాక్ యార్డ్ లో టీడీ ఇంజనీరింగ్ కంపెనీలో వెల్డర్ గా పనిచేస్తున్న వ్యక్తి ఓ పాకిస్తాన్ మహిళ ఉచ్చులో పడి, దేశ భద్రతకు సంబంధించిన రహస్య సమాచారం చెప్పేస్తున్నాడని తెలిసింది. అలర్ట్ అయిన పోలీసులు..!! ఆ ఉద్యోగిని అరెస్ట్ చేశారు. శ్రీహరిపురం,జవహర్ నగర్,ప్రాంతానికి చెందిన బొంగు రవి (36) నావల్ డాక్‌యార్డ్‌లో పనిచేస్తున్న టీడీ ఇంజనీరింగ్ కంపెనీలో వెల్డింగ్‌గా పనిచేస్తున్నాడు. జనవరి 2023 నెలలో, అతను ఫేస్‌బుక్ ద్వారా ఏంజెల్ పాయల్ అనే యూజర్ పేరు గల మహిళతో పరిచయం పెంచుకున్నాడు. ఇంతలో, ఆమె డాక్‌యార్డ్‌లో కదులుతున్న ఓడల సమాచారాన్ని సేకరించమని అతనిని కోరింది. ప్రతిగా ఆమె డబ్బు ఇచ్చింది. అతను దానిని తన సూపర్‌వైజర్ శ్రీనివాస్‌కు తెలియజేసినప్పుడు, అతను ఆ పని చేయడానికి అంగీకరించాడు. అప్పటి నుండి, వారు నావల్ డాక్‌యార్డ్‌లో వస్తున్న , వెళ్తున్న ఓడల కదలికల వివరాలను వాట్సాప్, ఫేస్‌బుక్ మెసెంజర్ ద్వారా పంపేవారు. దీని కోసం, ఆమె అతనికి ఫోన్ పే, గూగుల్ పే అలాగే పేటియం ద్వారా నెలకు రూ. 5 నుండి 10 వేలు చెల్లించేది. అతను ఆ మొత్తాన్ని శ్రీనివాస్‌తో పంచుకునే వాడు. భారత నావికాదళానికి చెందిన ఓడలు సబ్ మెరైన్‌ల కదలికల గురించి శత్రు దేశాల ప్రజలకు తెలియజేయడం ద్వారా రాజద్రోహానికి పాల్పడిన ఈ ముగ్గురు వ్యక్తులపై ఇతరులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు పోలీసులు సన్నద్ధమయ్యారు.వ విశాఖ సిటీ టాస్క్ ఫోర్స్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్ అప్పలనాయుడు ఈనెల 12న ఉదయం 11.50 గంటలకు ఇన్ఫార్మర్ల నుండి విశ్వసనీయ సమాచారం ద్వారా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు,టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అలాగే ఎస్సై పి.శ్రీను శ్రీను, సిబ్బందితో కలిసి, మధ్యాహ్నం 4.40 గంటలకు బొంగు రవిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు గట్టిగా ప్రశ్నించేసరికిఆ వ్యక్తి వాస్తవాలను వెల్లడించాడు. విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు.కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టారు.

**క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నాం: సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ**



ఈ కేసు పై విశాఖ పోలీసులు క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. ప్రశాంతి ఏమైనా విశాఖలో ఇటువంటి అసాంఘిక చర్యలకు తావులేదని చెప్పారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు, మల్కాపురం పోలీసులు విశ్వసినీయ సమాచారం మేరకు భారత భద్రత సంబంధించిన రహస్యాలను పాకిస్తాన్ కు చేరవేస్తున్నట్లు తెలియడంతో అతనిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. అతనికి సహకరించిన మరో వ్యక్తి పై కూడా కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. విశాఖ గడ్డపై అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎవరిని వదిలే ప్రసక్తి లేదన్నారు. దేశానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారిపై ఇదివరకే నిఘా పెట్టడం జరిగిందన్నారు. ఈ కేసులో విచారణ మరింత వేగవంతంగా జరుగుతుందని తెలిపారు.

# సమాచార హక్కు చట్టంను నిర్లక్ష్యం చెయ్యవద్దు

(మొదటి పేజీ తరువాయి)


ప్రభుత్వ ఆదేశాల మేరకు 11 నుండి 13 వరకు సమాచార హక్కు చట్టంపై విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయం మీటింగ్ హాల్లో జిల్లా స్థాయి, జిల్లాలోని అన్ని డివిజన్,మండల స్థాయి అధికారులు అందరికి ఆన్ లైన్ ద్వారా వర్కు షాప్ నిర్వహించారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20సం.లు అయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై జిల్లాలో ఉన్న ప్రతి అధికారి/ఉద్యోగి ముఖ్యముగా పౌర సమాచార అధికారులు, సహాయ పౌర సమాచార అధికారులు, మొదటి అప్పిలేట్ అధికారులు చట్టంపై పూర్తి అవగాహన కలిగివుండాలని తెలియజేశారు.సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1) ప్రకారం సదరు సమాచారమును తెలుగు,ఇంగ్లీషులలో ముద్రించి కార్యాలయములో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.జిల్లాల పునర్-విభజన తర్వాత ప్రతి కార్యాలయంలో విధిగా మొదటి అప్పిలేట్ అధికారులు మరియు పౌర సమాచార అధికారులు, సహాయ పౌర సమాచార అధికారులు వివరాలు తెలిపే బోర్డులను తక్షణమే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలన్నారు. రెండు మూడు రోజుల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించి సదరు సమాచారం జిల్లా కలెక్టర్ కార్యాలయంనకు తెలియజేయాలన్నారు. సమాచార హక్కు చట్టం క్రింద సెక్షన్-6(1) ప్రకారం పౌర సమాచార అధికారి దరఖాస్తు స్వీకరించి దరఖాస్తుదారు అడిగిన సమాచారం చట్టం నిర్దేశించిన సమయంలో దరఖాస్తుదారునకు నేరుగా లేదా పోస్టు ద్వారా గాని అందజేయాలని ఆదేశించారు. జిల్లాలోని అందరు విభాగ అధిపతులు వారి శాఖలలోని సిబ్బంది అందరికి కూడా రాబోయే సమాచార హక్కు చట్టం ప్రకారం పంపవలసిన పిరియాడికల్స్ (నివేదికలు) సకాలములో పంపాలని కలక్టర్ తెలియజేశారు.పవర్ పాయిం ట్ ద్వారా సమాచారహక్కు చట్టం యొక్క విశిష్టతను వివరించారు. కార్యాలయములో పరిపాలన అధికారి ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**•ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 120 ఫిర్యాదులు**

**•పరిష్కరం కు చర్యలు తీసుకొండి**

**: సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ**



(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

ఫిర్యాదుదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ అండ్ అడిషనల్ జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్.శంఖబ్రత బాగ్చి పోలీసు అధికారులకు ఆదేశాలు జారీచేశారు.సిపి డాక్టర్.శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నగర పోలీస్ కాన్ఫరెన్స్ ఈ సోమవారంహాల్లో నిర్వహించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 120 ఫిర్యాదులు రావడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. సంబంధిత పోలీసు అధికారులు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

**బాధితులకు న్యాయం చేయాలని..**
**సీపీ తక్షణమే ఆదేశాలు..**

ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ సమక్షంలో నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని, ఫిర్యాదులు స్వీకరించారు.ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 120 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టుల ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు అందజేసారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి అలాగే సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## బి.ఆర్.టి.ఎస్ రోడ్డు అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన 8వ జోన్ పరిధిలో అడివి వరం నుండి దారపాలెం వెళ్లే బి.ఆర్.టి.ఎస్ రోడ్డులో ( ఎస్.టి.సి - సింహాచలం ట్రాన్సిట్ కారిడార్ )పెండింగ్లో ఉన్న రోడ్డు విస్తరణ పనులను జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి వి వి సత్యనారాయణ రాజు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నవంబర్ నెలలో అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు విశాఖ వేదికగా జరుగుతున్నందున నగర సుందరీ కరణ, రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనులు వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా ఆదివారం నుండి దారపాలెం వెళ్లే బి ఆర్ టి ఎస్ రోడ్డులో ఎడమవైపున 350 మీటర్ల పెండింగ్ లో ఉన్న రోడ్డు ( ఎస్.టి.సి - సింహాచలం ట్రాన్సిట్ కారిడార్ )విస్తరణ పనులను వేగవంతం చేయాలని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరును ఆదేశించారు. రోడ్డు విస్తరణలో సింహాచలం ట్రాన్సిట్ క్యారిడార్ ( %ాజ%) లోని ఆస్తులు కోల్పోయిన 27 ఆస్తులకు సంబంధించి స్థలాలను రోడ్డు మ్యాప్ ద్వారా పరిశీలించి సంబంధిత ఆస్తులకు టి డి ఆర్ లు జారీ ప్రక్రియకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జీవీఎంసీ అసిస్టెంట్ సిటీ ప్లానర్ రామలింగేశ్వర్ రెడ్డిని ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులలో ఎటువంటి అలసత్వం లేకుండా పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ప్రధాన ఇంజనీరు కు కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజనీరు కె.శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ హెచ్. శంకర్రావు, కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్, ఉప కార్యనిర్వహక ఇంజనీరు ప్రవీణ్, సచివాలయం వార్డు ఎమినిటీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంపాలెం భూములను పరిశీలించిన విశ్వవిద్యాలయ బృందం

**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్, రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు, డీన్ కె.శ్రీ నివాసరావుల నేతృత్వంలో ఇంజనీర్స్ కార్యాలయ సిబ్బందితో కలిసి నగరంపాలెంలో ఉన్న విశ్వవిద్యాలయానికి చెందిన భూములను పరిశీలించారు. ఇక్కడ ఏయూకు సుమారు 137 ఎకరాల భూమి కలిగి ఉంది. తాజాగా అధికారుల పరిశీలనలో కొంత భూమి ఆక్రమణలకు గురిఅవుతోందని, మరికొంత స్థలంలో అనధికార రహదారి నిర్మాణం జరుగుతున్నది గుర్తించారు. ఏయూ ఉపకులపతి విశ్వవిద్యాలయ సరిహద్దులను త్వరగా నిర్ధారించి భూమిని పరిరక్షించే విధంగా అవసరమైన చర్యలను సత్వరం చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అదే విధంగా హనుమంతవాకవద్ద ఉన్న బోటనీ ప్రయోగశాలకు వినియోగించే స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలాన్ని శుభ్రపరిచి పరిరక్షించే విధంగా సరిహద్దులు స్పష్టంగా గుర్తించడం, రక్షణ చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. విశ్వవిద్యాలయం భూములను పరిరక్షిస్తూ వాటిని పూర్తిస్థాయిలో విశ్వవిద్యాలయ బోధన, పరిశోధ న అవసరాల నిమిత్తం వినియోగించడానికి కట్టుబడి ఉన్నామని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయ ఇంజనీర్స్ కార్యాలయ సిబ్బంది గతంలో వి ఏం ఆర్ డి ఏ అధికారులతో సమావేశమై, విశ్వవిద్యాలయ ఆస్తుల వివరాలతో కూడిన లేఖ సమర్పించారు. ఏయూ భూములకు సంబంధించిన భూమి సరిహద్దులు, తక్షణమే నిర్ధారించమని కోరడం కూడా జరిగింది.

## విద్యార్థుల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత

**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వ విద్యాలయం విద్యార్థులకు మెరుగైన ఆరోగ్యం కల్పించే విధంగా వైద్య సిబ్బంది ప ని చేయాలని ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన ఏయూ డిస్పెన్సరీని



సందర్శించారు. నూతనంగా నియమితులైన ముగ్గురు వైద్య సిబ్బంది, ఇద్దరు ఫార్మశీ సిబ్బంది, ముగ్గురు నర్సింగ్ సిబ్బందితో మాట్లాడారు. నూతనంగా విధుల్లో చేరిన వీరికి దిశానిర్దేశం చేశారు. ప్రతీ విద్యార్థికి అవసరమైన వైద్యసేవలను సత్వరం, సకాలంలో అందించాలని సూచించారు. హెల్త్ సెంటర్లో ఉన్న వసతులు, అక్కడ అందిస్తున్న సేవలకు సంబంధించిన విషయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రస్తుతం ఏయూ వైద్య శాలలో జనరల్ షిఫ్ట్ ఇద్దరు వైద్యులు, మూడు షిఫ్టుల్లో ఒక్కొక్కరు చొప్పున 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆసుపత్రి పర్యవేక్షణాధికారి డాక్టర్ రామేశ్వర్కు సూచించారు.

# భీమిలి సాంస్కృతిక పారంపర్యాన్ని మ్యాపింగ్ చేసిన గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ బీఆర్క్ ఎంఆర్క్ విద్యార్థులు భీమినిపట్నం యొక్క సంపన్న సాంస్కృతిక నిర్మాణాన్ని అర్థం చేసుకోవడం దాన్ని పూర్ణంగా డాక్యుమెంట్ చేయడం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం సాంస్కృతిక మాపింగ్ ప్రాజెక్టులో భాగంగా విద్యార్థులు భీమిలి ప్రాచీన తీర నగరపు ప్రత్యేకతను నిర్వచించే అనేక అంశాలను అధ్యయనం చేయడంతో పాటు సర్వేలు నిర్వహించారు. ఈ అధ్యయనం ద్వారా భీమిలి యొక్క నిర్మిత వాతావరణం సాంస్కృతిక పర్యావరణాన్ని విశ్లేషించారు. ఇందులో సహజ దృష్యాలు, చారిత్రక వికాసం, ఆర్కిటెక్చరల్ టైపాలజీల, సంప్రదాయ పల్లెలు సముదాయ జీవితం వంటి అంశాలు ఉంటాయి. ఈ అధ్యయనంతో ప్రకృతి, చరిత్ర మానవ చర్యలు కలిపి ఈ తీర ప్రాంత వారసత్వ పట్టణానికి ఎలా స్వరూపం ఇస్తాయో స్పష్టత ఇవ్వాలని అవగాహనకు వచ్చినట్లు విద్యార్థులు తెలిపారు. బీఆర్క్ విద్యార్థులు నిర్వహించిన స్కెచింగ్ వర్క్‌షాప్ ద్వారా భీమిలి పట్టణంలోని చారిత్రక వైభవాన్ని, ప్రకృతిశోభను వారి స్కెచ్‌బుక్స్ ద్వారా అందించడానికి ఒక గొప్ప అవకాశంగా నిలిచింది. వర్క్‌షాప్ సందర్భంగా విద్యార్థులు భీమిలి యొక్క చారిత్రక వీదుల్లో విహరిస్తూ , అక్కడి డచ్ కాలనీయ శైలిలో నిర్మిత నర్మాణాలను, చురుకైన తీర ప్రాంతాలను భూమి – సముద్రాల సజీవ మేళాన్ని స్కెచ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను సుందరమైన వారసత్వ పట్టణంలోని సాంస్కృతిక నిర్మాణాత్మక మూలాలకు దగ్గరచేసే ప్రేరణాత్మకమైన అనుభవంగా నిలిచిందని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కి టెక్చర్ డీన్ విభూతి సత్యదేవ్ తెలిపారు.

# బియ్యం వాహనాల తనిఖీకి మూడు అంతర్గత చెక్‌పోస్టులు

(మొదటి పేజీ తరువాయి)

పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. విశాఖపట్నం సర్క్యూట్ హౌస్ లో సోమవారం ఉదయం మంత్రి మనోహర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. గాజువాక గేట్ వే సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, శ్రవణ్ సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, బిపిఎల్ ఇంటిగ్రల్ సి.ఎఫ్.ఎస్. పెదగంట్యాడ లలో మూడు చెక్‌పోస్ట్ లు ఏర్పాటు చేయడం, ఇప్పటికే పనిచేయడం ప్రారంభించాయని చెప్పారు. ఈ చెక్ పోస్ట్ లు 24 గంటలు మూడు షిఫ్టుల్లో పని చేస్తాయని ,33 మంది సిబ్బందిని నియమించామని మంత్రి తెలిపారు. పౌరసరఫరాల శాఖలో గత సంవత్సర కాలంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామన్నారు, ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా నాణ్యమైన పోర్టిఫైడ్ రైస్ ప్రజలకు అందిస్తున్నదని, ప్రభుత్వం అందించే బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు, పిడిఎస్ బియ్యం అవునో కాదో గుర్తించడానికి 700 మొబైల్ రాపిడ్ కిడ్స్ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ రాపిడ్ కిట్లలో పొటాషియం థయో సైనైడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ బాటిల్స్ ఉంటాయని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే పోర్టిఫైడ్ రైస్ అయినట్లయితే ఈ ద్రావణాలు చల్లితే అవి ఎరుపు రంగుకు మారుతాయని బయట దుకాణాల్లో అమ్మే బియ్యం అయితే రంగు మారవు అని తెలిపారు. గతంలో అయితే అక్రమ బియ్యం పట్టుకున్న తర్వాత ల్యాబ్ కి పంపించడం వలన సమయం తీసుకోవడం కోర్టులో నిరూపణ కష్టమయ్యేదని, ఈ రాపిట్ కిడ్స్ వల్ల వెంటనే గుర్తించడానికి, సీజ్ చేయడానికి వీలు కలుగుతుందన్నారు. ఎన్ఫోర్స్మెంట్లో రాజీ పడేది లేదని, అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని, అవకతవకలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోనే పౌర సరఫరాల విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నాయి. మన దేశానికి సంబంధించిన పీడీఎస్ రైస్ మన పోర్టు ల నుండి అక్రమ రవాణా జరగ కూడదని ,చెక్ పోస్టు లు ఏర్పాటు చేశామని,ఈ విధానం కాకినాడలో విజయవంతంగా అమలు చేశామన్నారు. రాష్ట్రంలో 4 కోట్ల 42 లక్షల మందికి క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులు అందించడం జరిగిందని, 89% మంది వీటి ద్వారా రైస్ తీసుకుంటున్నారని తెలుస్తుందన్నారు. వినియోగదారులకు బియ్యం సంబంధించిన సమస్యలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. రాష్ట్రంలోని 29,752 చౌక ధర దుకాణాలలో ఎక్కడైనా రేషన్ బియ్యం తీసుకునే అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 5 లక్షల 35 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుంటే, ఈ ప్రభుత్వం గత 14 నెలలో 245 కోట్ల విలువైన 5 లక్షల 65 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 230 క్రిమినల్ కేసులు పెట్టామని, కోర్టులలో విచారణ జరుగుతుందన్నారు. విశాఖపట్నంలో కూడా అలాంటి బియ్యం అక్రమ రవాణా జరగకుండా కంటైనర్ పోర్టు సందర్శించి సమావేశాలు నిర్వహించి హెచ్చరించడం జరిగిందన్నారు. న్యాయంగా, సక్రమంగా జరిపే వ్యాపారానికి ఆటంకాలు కలుగకుండా సహకరిస్తామని అప్పుడే తెలిపామన్నారు. ఎన్ఫోర్స్మెంట్ పటిష్టంగా అమలు చేస్తామని కఠినంగా కూడా వ్యవహరిస్తామని మంత్రి పేర్కొన్నారు. రాపిడ్ కిట్ తో పిడిఎఫ్ బియ్యం గుర్తించే విధానాన్ని కమిషనర్ సౌరబ్ గౌర్ విలేకరులకు వివరించారు. పోర్టిఫైడ్ రైస్ అంటే 100 కేజీల బియ్యంలో ఒక కేజీ మల్టీ విటమిన్,ఐరన్ తో కూడిన రైస్ కలుపుతారని, వీటి పై ప్రజల్లో ప్లాస్టిక్ బియ్యం అనే అపోహ ఉన్నదని, నిజానికి బియ్యాన్ని పిండి చేసి దాన్లో మల్టీ విటమిన్ మిక్స్ కలుపుతారన్నారు. ఇది సాధారణ బియ్యం కంటే పోషక విలువలు కలిగిన ఆహారం అని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో పౌర సరఫరాల సంస్థ ఎండి మన్జీర్ జిలాని, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, పౌరసరఫరాల సంస్థ డిఎం శ్రీలత, జిల్లా పౌర సరఫరాల అధికారి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# టీ.డి.పి.శాసనసభ్యులు నకిలీ మద్యం తో పేద వాళ్ళ ప్రాణాలు తీస్తున్నారు

**- దమ్ముంటే సి.బి.ఐ దర్యాప్తు జరిపించాలి**

**- భీమిలి వైసిపి ఇన్చార్జ్ మజ్జి శ్రీను డిమాండ్**

**భీమునిపట్నం, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మద్యం ప్రైవేటికరణ చేసి నకిలీ మద్యం తో శాసనసబ్బులు కొందరు పేదలు ప్రాణాలు తీస్తున్నారని, నకిలీ మద్యంపై కేంద్రం సి.బి ఐ దర్యాప్తు చేయించాలని భీమిలి వై.సీ.పి ఇంచార్జి మజ్జి శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర పిలుపు పురస్కరించుకుని భీమిలి ఎక్సైజ్ స్టేషన్ వద్ద వై.సి.పి నాయకులు ముట్టడించారు. ఈకార్యక్రమంలో మజ్జి శ్రీను నాయకత్వములో భీమిలి మండల ఏం.పి.పి దంతులూరి వాసురాజు. పార్టీ ప్రెసిడెంట్ గాడు. శ్రీను. గండిగుండం గంధ్రేడి. శ్రీను. బంక.సత్యం. కోరాడ వెంకటరావు. పాంద్రంగి అప్పారావు. ఆనందపురం ఏం.పి.పి మజ్జి వెంకటరావు. జేరు వెంకటరెడ్డి. అక్కరమాని. మంగరాజు. అల్లిపల్లి. నరసింగరావు, అక్కరమాని. చిన్నబాబు, అక్కరమాని. రామునాయుడు, కరుణాకర్రెడ్డి, చిల్ల వంశీ, బింగి.హరికిరంరెడ్డి, బడిదబోయిన.రాములప్పడు, మైళ్ళపల్లి.లక్ష్మణరావుల అధ్వర్యంలో భీమిలి ఎక్సైజ్ స్టేషన్ ను ముట్టడించారు. నారా నకిలీ మద్యం అరికట్టాలని నినాదాలతో భీమిలి మారుమోగింది. నకిలీ మద్యం అరికట్టాలని. నకిలీ మద్యం విక్రయం విషయం లో సీ.బి. ఐ దర్యాప్తు జరిపించాలని, ఎక్సైజ్ సి. ఐ కి మజ్జి.శ్రీను వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మజ్జి శ్రీను మాట్లాడుతూ రాష్ట్రములో టీ.డి.పి నాయకులు కుటీరపరిశ్రమల నకిల్ మద్యం తయారుచేస్తున్నారని ఆరోపించారు. నకిలీ మద్యం విషయంలో సీటు నియామకం చేసి నకిలీ మద్యం విషయం మాఫీ చేసేందుకుచూస్తున్నారని శ్రీను చెప్పారు. సి.బి . ఐ దర్యాప్తు చేస్తే అస్సలువిషయం బయటపడుతుందని ఆయన డిమాండ్ చేశారు. ముట్టడికి బారి సంఖ్యలో మహిళలు రావడం విశేషం. ఆనందపురం గండిగుండం నుంచి శ్రీను నాయకత్వములో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చెల్లూరి నాగేష్ బాబు, కే. సూర్యనారాయణ, సమ్మిడి. శ్రీనివాసరావు, కార్పొరేటర్ ఏడుకొండలు,ప్రభాకర నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# వినతుల పరిష్కరించటానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**- వీఎంఆర్డిఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్**





**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

వి ఎం ఆర్ డి ఎ ప్రజా దర్బార్ కి వచ్చిన వినతులను నిశితంగా పరిశీలించి, వాటిని పరిష్కరించటానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. సోమవారం ఉదయం ఆయన ఛాంబర్ లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రజా దర్బార్ కి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆయా వినతులకు సంబంధిత అధికారులకు అందజేసి, నిర్దేశించిన గడువు లోగా పరిష్కరించాలని ఆదేశించారు. అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన మధ్యతరగతి ప్రజలకు వాటిని క్రమబద్ధీకరించుకొనే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిచిందని, ఎల్ఆర్ఎస్ – 2020 పథకానికి కొనసాగింపు కల్పించిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కి మొత్తం 6 వినతులు రాగా, వాటిలో ప్లానింగ్ –3, ఎస్టేట్–2 , ఇంజనీరింగ్– 1 చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె రమేశ్ , ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ గారు, ఇతర విభాగ అధికారులు పాల్గొన్నారు.

# కేజీహెచ్ లో పుట్ స్కానింగ్



**విశాఖ సిటీ, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం కింగ్ జార్జి ఆసుపత్రి లో పుట్ స్కానింగ్ క్యాంపు ఆర్థోపిడిక్ ఓ.పి.10లో నిర్వహించినట్లు కేజీహెచ్. కె.జి.హెచ్ సూపరింటెండెంట్ డా.ఐ. వాణి తెలిపారు. డాక్టర్ వాణి మాట్లాడుతూ వైద్యులకు,పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు అవగాహన కోసం పుట్ స్కానింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్యాంపు వలన గెయిట్ ఎనాసిస్ ద్వారా పాదంలో బరువు ఎలా సమతుల్యత ఉందో దీని ద్వారా తెలుస్తుంది. ఇంత వరకు ఈ సౌకర్యం హైద్రాబాద్ లో మాత్రమే ఉందన్నారు. ఇప్పుడు విశాఖపట్నం లో కూడా ఈ సౌకర్యం ఆంధ్రప్రదేశ్ మెడిటెక్ జోన్ లో ఆర్టిఫిషియల్ లింబ్ సెంటర్ ద్వారా కల్పించబడినది. దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం పాదంలో జరుగుతున్న మార్పులను ముందుగా తెలుసుకోవడం ద్వారా తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చాన్నారు. దీని ద్వారా పాదాలకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలను నిరోధించవచ్చును. ఈ కార్యక్రమంలో డిప్యూటి సూపరింటెండెంట్ డా.యం.చంద్రశేఖరం నాయుడు, ఆంధ్రా మెడికల్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ డా.వి. మన్మధరావు, పిల్లల విభాగాధిపతి డా.బి.యస్. చక్రవర్తి, ఎండోక్రైనాలజీ విభాగాధిపతి డా.కె.ఎ.వి. సుబ్రమణ్యం తదితర వైద్యులు, పి.జి. వైద్యవిద్యార్థులు పాల్గొన్నారు.




## భారీ వర్షాలతో ఉప్పొంగిన ఏడొంపులుగెడ్డ.. రెండు గ్రామాలకు రాకపోకలు బంద్



**రామభద్రపురం, అక్టోబరు 13 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని పాతరేగ, కొత్తరేగ గ్రామాల మధ్య ఉన్న ఏడొంపులగెడ్డ సోమవారం కురిసిన వర్షాలకు ఉదృతంగా ప్రవహించడంతో రెండు గ్రామాల రాకపోకలు స్తంభించాయి. కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లాల్సినవిద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ఏడొంపులగెడ్డ ఒక్క సారిగా ప్రవాహం పెరగడంతో ఈ పాతరేగ, కొత్తరేగ గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతీ ఏటా ఈ వర్షాకాలంలో ఈ సమస్య తలెత్తుతోందని, ఇక్కడ కాజ్వే నిర్మాణం చేయాలని అధికారులను ఎన్నిసార్లు కోరినా ఫలితం లేకపోతోందని కొత్తరేగ గ్రామానికి చెందిన కోట అప్పలనాయుడు తెలిపారు.

## కుమిలి కాలువకు జలకళ



**పూసపాటిరేగ, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల చంపావతి గ్రోయిన్ నుంచి కుమిలి కాలువకు జల ప్రవాహంతో పరవళ్ళు తొక్కుతోంది. చంపావతి నది పరిసర ప్రాంతాల్లో పంటల సాగును దృష్టిలో ఉంచుకొని నెల్లిమర్ల మండలంతో పాటు పూసపాటిరేగ, డెంకాడ మండలాల పంట పొలాలను దృష్టిలో ఉంచుకొని కొన్నేళ్ల కిందట నెల్లిమర్ల చంపావతి గ్రోయింగ్ నుంచి సాగునీటి కాలువను ఏర్పాటు చేశారు. నాలుగు మండలాల్లోని ఈ కాలువ ద్వారా 2,600 ఎకరాలలో రవితో పాటు ఖరీఫ్ పంటలు కూడా సాగు కానున్నాయి. తాజాగా వరి సాగుకు నీరు అవసరం కావడంతో చంపావతి నది నుంచి ఉధృతంగా కుమిలి కాలువ ద్వారా సాగునీరు ప్రవహిస్తుండడంతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. కొన్నిచోట్ల పంటల సాగు అవుతున్న నేపథ్యంలో వరి కంకులు కూడా రావడంతో పంటలో ఆశాజనకంగా ఉండి సాగు దిగుబడులు కూడా పెరుగుతాయన్న ఆశాభావాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు.

## జీఎస్టీ 2.0 సూపర్ సేవింగ్స్‌పై అవగాహన



**బాడంగి, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0-సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్" కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సులో ఎంటర్ప్రెన్యూర్ సత్యనారాయణ ముఖ్య వక్తగా పాల్గొని ప్రస్తుత జీఎస్టీ సంస్కరణల వలన వ్యాపార రంగంలో చోటు చేసుకుంటున్న మార్పులు, వినియోగదారుల కొనుగోలు శక్తి పెరుగుదల, ప్రాంతీయ ఉత్పత్తుల వినియోగం ద్వారా దేశీయ మార్కెట్ వృద్ధి వంటి అంశాలపై విశదీకరించారు. జీఎస్టీపై వస్తు ప్రదర్శన చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అధికారులు సమన్వయకర్తలుకు జిఎస్టి 2.0 ద్వారా సాధ్యమయ్యే ఆర్థిక పారదర్శకత, వ్యాపార సౌలభ్యంపై ఎంపీడీవో వారందరికీ వివరించారు.

## గూగుల్ రాకతో ప్రపంచ చూపు విశాఖ వైపు

### ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ - ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారాజు



**భోగాపురం, అక్టోబర్ 13: మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నవ్యాంధ్రప్రదేశ్ గా మార్చడానికి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యపడు తుందని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల తెదేపా ఇన్చార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా భోగాపురం మండలం పోలిపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు తీసుకువచ్చి హైదరాబాద్‌ను హైటెక్ సిటీగా అభివృద్ధి చేయడం అందరికీ తెలిసిందే. నేడు విశాఖకు గూగుల్ ను తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాన్ని మార్చనున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధికి దోహదపడే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించి గూగుల్ సంస్థను విశాఖకు తీసుకువస్తున్నారన్నారు.

ఒక ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్తూ ఇటీవలే అమరావతికి క్వాంటం వ్యాలీని తీసుకువచ్చి, నేడు విశాఖకు గూగుల్ ను తీసుకురావడం జరిగిందన్నారు. ఇవి రాష్ట్రాభివృద్ధికి పెద్ద ఎత్తున దోహదపడతాయన్నారు.ఈ 16 నెలల్లో రాష్ట్రానికి రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు లభించాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పిడుగు తోటరావు, పార్లమెంట్ రెడ్డిక సాధికార సమితి కన్వీనర్ నీలాపు అప్పలరామిరెడ్డి, ఎంపీటీసీ పిడుగు వెంకటసత్యం, ఏఎంసీ డైరెక్టర్ గరి వెంకటరమణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు కోలా రామసూరి, మండల తెలుగు యువత అధ్యక్షులు మౌళి వర్మ, మండల రైతు అధ్యక్షులు రీసు రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.



### చిల్లపేట - దుప్పాడ రోడ్డు నిర్మాణానికి

## శంకుస్థాపన

**విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు చెప్పారు. విజయనగరం మండలం చిల్లపేట గ్రామం నుంచి దుప్పాడ గ్రామం వరకు రూ.1.90 కోట్ల అంచనా వ్యయంతో సుమారు మూడు కిలోమీటర్లు రహదారి నిర్మాణానికి సోమవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఇందులో సగభాగం సిసి రోడ్డు మిగిలిన భాగం బిటి రోడ్డు నిర్మిస్తారు. ఈ కార్యక్రమంలో తూర్పుకాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్ పర్సన్ శ్రీమతి పాలవలస యశస్వి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రోతు వెంకట నరసింగరావు, ఎంపిడిఓ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియుజివి వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ వెంకట సుబ్బారావు బాధ్యతల స్వీకరణ



**విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ గురజాడ, విజయనగరం (జెఎన్ టియు జివి) నూతన వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ వి.వెంకట సుబ్బారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జవహర్‌లాల్ నెహ్రూ, గురజాడ అప్పారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన జేఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయ నూతన వైస్ ఛాన్సలర్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సుబ్బారావు విశ్వవిద్యాలయంలో విద్యా ప్రమాణాలను అభివృద్ధి చేయడం, మౌలిక సదుపాయాలను మెరుగుపర్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. జేఎన్‌టియు-జీవి సమగ్ర అభివృద్ధి దిశగా విశ్వవిద్యా ప్రగతికి శాయశక్తులా ప్రయత్నాలు చేస్తామని తెలిపారు.

## నకిలీ మద్యం విక్రయాలపై చర్యలు తీసుకోవాలి : వైసీపీ



**చీపురుపల్లి సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ :** కల్తీ మద్యం విక్రయిస్తూ ఎంతో మంది మహిళల తాళి బొట్టులతో అట్లాడుకుంటున్న కూటమి ప్రభుత్వానికి దగ్గిరపడిందని, విక్రయ దారులపై తగిన చర్యలు తీసుకోవాలని వైసీపీ ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. సోమవారం చీపురుపల్లి నియోజకవర్గం కేంద్రం లో వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక పంచాయతీ కార్యాలయం వద్దనున్న అంబేద్కర్ బొమ్మ నుంచి ఎక్సైజ్ కార్యాలయం వరకు నియోజకవర్గం లో నాలుగు మండలాల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఐ సిహెచ్ చక్రవర్తి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ పరిశీలకులు కిల్లి సత్యన్నారాయణ, రాజాం నియోజకవర్గం పరిశీలకులు కె.వి సూర్యనారాయణ రాజు, గుర్ల ఎంపీపీ పొట్నూరు ప్రమీల, చీపురుపల్లి ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పీటీసీలు వలిరెడ్డి శిరీష, సీర అప్పల నాయుడు, ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మీసాల వరహాల నాయుడు మీడియతో మాట్లాడుతూ నకిలీ మద్యం తయారీని ఒక కుటీర పరిశ్రమల మార్చి రాష్ట్రమంతా సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలు హరిస్తు అధికార తెలుగుదేశం పార్టీ మహిళల తాళిబొట్లతో ఆడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ మద్యంపై తక్షణమే సీబీఐ దర్యాప్తు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగళగిరి సుధారాణి, కరిమజ్జి శ్రీనివాసరావు, జనార్దన్, గుర్ల నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారి నాయుడు, స్వామినాయుడు, గరివిడి నాయకులు బమ్మిడి కార్తీక్, ముళ్ళు రాంబాబు, వలిరెడ్డి లక్ష్మణరావు, రఘుమండ శ్రీదేవి, గవిడి సురేష్, ఇప్పిలి గోవింద, తిరుమల, కోరుకొండ దాలయ్య, ముళ్ళు పైడిరాజు, కర్రోతు ప్రసాద్, గిరిడి రామదాసు, వార్డ్ సభ్యులు రౌతు పైడిరాజు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న చైర్‌పర్సన్ రాంబార్కి శరత్



**బొబ్బిలి, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజకవర్గ గౌరవ శాసన సభ్యులు బేబి నాయన ఆదేశాలతో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ రాంబార్కి శరత్ బాబు బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమానికి శంకు స్థాపన చేశారు. ముందుగా ఆ వార్డు కౌన్సిలర్ కె.లక్ష్మి దంపతులు మరియు వార్డు పెద్దలు అందరూ కలిసి సదరు అభివృద్ధి పని శంకు స్థాపనకు హాజరైన రాంబార్కి శరత్ బాబు చైర్‌పర్సన్‌కి దుశ్శాలువతో సత్కరించి స్వాగతం పలికారు. ఈమేరకు 25వ వార్డు-ద్వారకానగర్ యందు పల్లి అప్పలనాయుడు ఇంటి నుండి జి. అప్పారావు ఇంటి వరకు సి సి రోడ్డు నిర్మాణం చేయుటకు అంచనా వ్యయం 7 లక్షలతో శంఖుస్థాపన చేయుట జరిగినది.బొబ్బిలి పట్టణ అభివృద్ధికి ఈ రోజు శంఖుస్థాపన చేసిన పని ని వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు మరియు సంబంధిత కాంట్రాక్టరు వారికి సూచించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్.కోటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్ చార్జ్‌లు, ఇతర వార్డు పెద్దలు, టి.డి.పి నాయకులు పాల్గొన్నారు.

# నౌపడ ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీలు

సూర్య ఎఫెక్ట్

- "సూర్య" కథనానికి స్పందన
- డిప్యూటీ డి ఎం అండ్ హెచ్
- తూతూ మంత్రంగా విచారణ

సంతబొమ్మాళి, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్: మండలంలో నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మేరీ కేథరిన్ సోమవారం తనిఖీ చేశారు. తొలుత రికార్డులను మందులను పరిశీలించారు. ఈనెల 9వ తేదీన "సూర్య" లో ప్రచురితమైన " చిన్నారులకు వ్యాక్సిన్ లో నిర్లక్ష్యం " అనే శీర్షిక, ఈనెల 13వ తేదీన " ఫీల్డ్ కి వెళ్ళరు ప్రజారోగ్యం పట్టించుకోరు" అనే శీర్షిక వరుస కథనాలు రావడంతో ఆమె స్పందించి విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఏదైతే నలుగురు చిన్నారులకు టీకా వేయడంలో నిర్లక్ష్యం వహించిన ఆశా ధనలక్ష్మి, వైద్య సిబ్బందిపై వివరాలు సేకరించారు. చిన్నారులకు వ్యాక్సిన్ మిస్ అయి ఉంటే


సూర్య
ఫీల్డ్ కి వెళ్ళరు ప్రజారోగ్యం పట్టించుకోరు


చిన్నారులకు వ్యాక్సిన్ లో నిర్లక్ష్యం

స్పెషల్ డ్రైవ్ పెట్టి వ్యాక్సినేషన్ చేయాలని ఆదేశించారు. చిన్నారులకు వ్యాక్సినేషన్ పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫీల్డ్ స్టాఫ్ ప్రతిరోజు ఫీల్డ్ లో ఉండాలని సూచించారు. అయితే విచారణకు డిప్యూటీ డిఎం హెచ్ ఓ వస్తున్నారని ముందే తెలిసినప్పటికీ ఫీల్డ్ స్టాఫ్ ఫీల్డ్ కి వెళ్లకుండా ఆస్పత్రిలో ఉండడం గమనర్హం. ఆసుపత్రి సిబ్బంది అప్రమాతంగా అందుబాటులో ఉండి ప్రజలకు సరైన వైద్యం చేయాలని అదేవిధంగా మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏదేమైనా నలుగురు చిన్నారుల వాక్సినేషన్ పై నిర్లక్ష్యం వహించిన ఆశపై చర్యలు చేపట్టే విధంగా విచారణ చేయకుండా తూతూ మంత్రంగా విచారణ జరిపినట్లు తెలుస్తోంది. దీనిపై డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మేరీ కేథరిన్ కు విలేకరులు వివరణ అడుగగా మరోసారి చిన్నారుల వ్యాక్సినేషన్ నిర్లక్ష్యంపై పూర్తి వివరాలు సేకరించి చర్యలు చేపడతామని తెలపడం విశేషం.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

: శ్రీకాకుళం డి.ఎస్.పి వివేకానందా

శ్రీకాకుళం, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వ్యసనాల బారిన పడకుండా భవిష్యత్తుకు బంగారు బాటలు ఏర్పాటు చేసుకోవాలని శ్రీకాకుళం డి.ఎస్.పి వివేకానంద విద్యార్థులకు సూచించారు. అఖిలభారత యువజన సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఏఐవైఎఫ్ శ్రీకాకుళం జిల్లా సమితి ఆధ్వర్యంలో శ్రీకాకుళం పట్టణంలోని సన్ డిగ్రీ పీజీ కళాశాల ఆడిటోరియంలో హలో యువత మేలుకో మత్తు పదార్థాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో స్టాప్ డ్రగ్స్ స్టార్ట్ స్పోర్ట్స్ నినాదంతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వివేకానంద మాట్లాడుతూ విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెడు వ్యసనాల బారిన పడకుండా భవిష్యత్తుకు బంగారు బాటలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. చెడు అలవాట్లు మొదట సరదాగా ప్రారంభమై తర్వాత వ్యసనంగా మారి జీవితాలను బలి కొంటాయని తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం పడుతున్నటువంటి కష్టాన్ని గుర్తించాలని మత్తు పదార్థాలకు, సోషల్ మీడియాకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. చెడు వాసనాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. సమాజంలో జరుగుతున్నటువంటి అనేక పరిస్థితులను విద్యార్థులు యువకులు సమాజ హితం కోసం ఏ విధంగా ముందుకెళ్లాలి అనే పలు విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. అత్యంత క్రమశిక్షణగా నేటి యువతకు అర్థమయ్యే రీతిలో డీఎస్పీ గారి ఉపన్యాసం కొనసాగగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు




మొజ్జాడ యుగంధర్ పరుచూరి రాజేంద్ర బాబు మాట్లాడుతూ అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కేవలం నిరుద్యోగ సమస్య యువకులు ఎదుర్కొన్నటువంటి సమస్యలు విద్యార్థుల సమస్యలపై పోరాటమే కాకుండా హలో యువత మేలుకో యువత అంటూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పలు చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సదస్సులు ప్రదర్శనలు చర్చాగోష్టిలు నిర్వహించడం జరుగుతుందని యువత మత్తు పదార్థాల బారిన పడకుండా ఉండాలని చుట్టుపక్కల జరుగుతున్నటువంటి అసాంఘిక కార్యక్రమాలను ఒత్తు పదార్థాల వినియోగాన్ని విక్రయాలను ప్రభుత్వ అధికారులు పోలీసు అధికారులు దృష్టికి తీసుకువచ్చి సమాజ హితానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సన్ విద్యాసంస్థల చైర్మన్ జయరాం మాట్లాడుతూ నేడు యువత సోషల్ మీడియా మత్తు పదార్థాల ద్వారా చెడు వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటుందని ఆ విధంగా కాకుండా దేశభావి భారత పౌరులుగా దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు బొత్స సంతోష్ కుమార్, కొన్న శ్రీనివాసరావు, నగర కన్వీనర్ వేణు తదితరులు పాల్గొన్నారు.




## నకిలీ మద్యం కేసును నీరుగార్చే ప్రయత్నాలు

: యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య

నరసన్నపేట, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్: నకిలీ మద్యం కేసును నీరుగార్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం విశ్వప్రయత్నాలు చేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. మొక్కుబడి అరెస్టులు, బుకాయింపులతోనే గత కొన్ని రోజులుగా కాలయాపన జరుగుతోందని విమర్శించారు. సీబీఐ విచారణ జరిగితే చంద్రబాబు వాటాల వివరాలు బహిర్గతం అవుతాయని భయంతో కేసును దారి మళ్లించే ప్రయత్నం జరుగుతోందని యువ నాయకుడు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ ఆదేశాలపై సోమవారం నాడు నరసన్నపేట పట్టణంలోని తిరుమల వీధిలో ఉన్న ఎక్సైజ్ కార్యాలయం ఎదుట డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీలు జడ్పిటిసిలు రాష్ట్ర, జిల్లా ,నియోజకవర్గ, మండలాల , అనుబంధ విభాగాల అధ్యక్షులు , కార్యవర్గ సభ్యులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## అట్రాసిటీ కేసు పై డియస్పి విచారణ

కొత్తూరు, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్: తహసీల్దార్ బాలకృష్ణ , మరియు సిబ్బంది ఇచ్చిన పిర్యాదు పై నమోదు చేసిన అట్రాసిటీ కేసు నమోదు పై టెక్కలి డియస్పి లక్ష్మణరావు సోమవారం విచారణ చేపట్టారు. జరిగిన సంఘటన పై తహసీల్దార్ కార్యాలయం లో సుదీర్ఘ విచారణ చేశారు. వాస్తవ పరిస్థితులు పరిశీలించారు.

# గూగుల్ అడుగుతో విశాఖలో టెక్ విప్లవం

: ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్: ఇప్పటివరకు సిటీ ఆఫ్ డెస్టినీగా ఉన్న విశాఖ నగరం నేడు ఏఐ, డిజిటల్ సిటీకి రాజధానిగా మారనుంది.విశాఖ ఏఐ సిటీగా మారితే, ఆంధ్రప్రదేశ్ దేశానికి డిజిటల్ ఇండియాలో మార్గదర్శకంగా నిలుస్తుంది.సాంకేతిక రంగం ఒక రాష్ట్ర భవిష్యత్తును ఎలా మార్చగలదో హైదరాబాద్ ముఖ్య ఉదాహరణ. చంద్రబాబు గారి దూరదృష్టితో, మైక్రోసాఫ్ట్ సంస్థను హైదరాబాద్కు తీసుకురావడంతో హైదరాబాద్ అభివృద్ధికి ఒక గేమ్ చేంజర్ మారింది. రాష్ట్ర ఆర్థిక రూపురేఖలు మారిపోయాయి.మైక్రోసాఫ్ట్ వచ్చిన తర్వాత అక్కడి యువతకు ఉద్యోగాలు వచ్చాయి, ఐటీ కంపెనీలు రావడంతో టెక్ రంగానికి మార్గదర్శిగా హైదరాబాద్ నిలిచింది. దీంతో హైదరాబాద్ "సైబరాబాద్" గా మారింది.గూగుల్ సంస్థ విశాఖలో రూ.87,500 కోట్ల పెట్టుబడి పెట్టి సౌత్ ఏషియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ను నిర్మించబోతోంది. ఇది రాష్ట్రాభివృద్ధిలో ఒక మైలురాయిగా మరనుంది.సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ గారు ఆర్థిక దూరదృష్టితో, పారదర్శక విధానాలతో వివిధ రాష్ట్రాలు, సింగపూర్, అమెరికా వంటి వివిధ దేశాల్లో పర్యటించి పెట్టుబడిదారులకు నమ్మకం కల్పిస్తున్నారు. స్థిరమైన విధానాలు, వేగవంతమైన అనుమతులు, మానవవనరులు అందుబాటులో ఉండడంతో రాష్ట్రానికి టెక్ దిగ్గజాలు వస్తున్నాయి. భూమిల కేటాయింపు నుంచి పవర్ సప్లై వరకు ఒక్క అడ్డంకి లేకుండా సింగిల్ విండో క్లియరెన్స్ అందిస్తుంది.గూగుల్ రాకతో మరెన్నో ఐటీ, టెక్, ఏఐ కంపెనీలు కూడా మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి క్యూ కట్టనున్నాయి.విశాఖలో డేటా సెంటర్లు, ఐటీ పార్కులు, ఏఐ స్టార్టప్ల పెద్ద ఎత్తున వస్తాయి. ఉద్యోగాలు పెరుగుతాయి, స్థానిక వ్యాపారాలు వృద్ధి చెందుతాయి, రవాణా, విద్యుత్ ఊపందుకుంటాయి. వంటి రంగాలు అంతా గూగుల్ లాంటి కంపెనీ రావడం అంటే మన పిల్లలకు ప్రపంచస్థాయి అవకాశాలు వస్తున్నట్లే హైదరాబాద్లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్ మారనుంది. పెట్టుబడిదారులను అడ్డుకునేందుకు దుష్టశక్తులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి తరం కాదు.నాడు ఐటీ రంగానికి హైదరాబాద్ మార్గదర్శిగా ఎలా నిలిపారో..



నేడు ఏఐ, డిజిటల్ టెక్ రంగానికి మార్గదర్శిగా ఏపీని మరోసారి ప్రపంచానికి చంద్రబాబు నిలపనున్నారు. గత ఐదేళ్లు ఎటువంటి ఐటీ కంపెనీని ఏపీలో ఏర్పాటు చేయలేదు. నేడు ఐటీ రంగం విస్తరణకు విశాఖ సాగర తీరంలో డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపనతో అంకురార్పణ జరిగింది. ఏపీ యువతకు ఐటీ రంగంలో 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నారు.ఐటీ పాలసీ ద్వారా కీలక నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోవడం ద్వారానే విశాఖకు నేడు గూగుల్, యాక్సెంచర్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి.రాష్ట్రంలో వేగంగా నిర్ణయాలు తీసుకునే సీఎం చంద్రబాబు పాలన ఉండటంతోనే... జాతీయ స్థాయిలో కొత్తగా ఏ కార్యక్రమం ప్రారంభించినా మొదట ఏపీకి వెళ్లాలని ప్రధాని మోదీ సూచించారని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు.

# జివిఎంసి పీజీఆర్ఎస్ లో 100 వినతులు

**- అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి**

**విశాఖపట్నం, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 100 వినతులు వచ్చాయని జివిఎంసి అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జివిఎంసి అదనపు కమిషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 100 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 13, 3వ జోన్ కు 14, 4వ జోన్ కు 06, 5వ జోన్ కు 21, 6వ జోనుకు 12, 7వ జోనుకు 02, 8వ జోన్ కు 18, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్.. అకౌంట్సు విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 05, ప్రజారోగ్య విభాగమునకు 06, పట్టణ ప్రణాళిక విభాగమునకు 58, ఇంజినీరింగు విభాగమునకు 22, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 04 కలిపి మొత్తంగా 100 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా



సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, సిసిపి ఎ.ప్రభాకర రావు, డి సి ఆర్ శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదర రావు, పర్యవేక్షక ఇంజనీర్లు కె.శ్రీనివాసరావు, సంపత్ కుమార్, గోవిందరావు, శాంతిరాజు, ఏడుకొండలు, డీసీపీలు-హరిదాసు, కె. వెంకటేశ్వరరావు రామ్మోహన్, యుసిడి - పి ఒ పి.ప్రసన్నవాణి, డిపిఓ శాంతి కుమారి, ఏసీపీ లు, ఆర్ ఎఫ్ ఒ సిహెచ్ .కృపానంద్, సివిఒ డా.ఎల్.రవికుమార్, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఐఐపీఏ ఆధ్వర్యంలో సదస్సు




**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విశాఖపట్నం లోకల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ పబ్లిక్ పాలసీ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అను అంశంపై పాలిటిక్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఈ క్లాస్ రూమ్ నందు సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మాజీ ఐఏఎస్ అధికారిణి , ఎండోమెంట్స్ కమిషనర్ వై వి అనురాధ విచ్చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రభుత్వ విధానాల్లో అనేక మార్పులు వచ్చాయని వాటిని సోదాహరణంగా వివరించారు. పట్టణీకరణ వలన కలిగే లాభాలు నష్టం గురించి చెప్పారు. పట్టణీకరణ వలన నగరాల్లో పారిశుధ్య సమస్యలు , అనారోగ్య సమస్యలు వంటి పలు ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు. డ్వాక్రా మహిళల వ్యవస్థ వలన మహిళల్లో ఆర్థిక సోవలంబన పెరిగి వారు తమ కాళ్ళ మీద నిలబడే విధంగా ప్రభుత్వం విధాన నిర్ణయాలు జరిగాయని చెప్పారు. నీతి ఆయోగ్ వ్యవస్థ దేశంలో పలు ప్రణాళికలను రచించినదని తెలియజేశారు. మోనటైజేషన్ వలన దేశంలో ఏర్పడిన పలు పరిణామాలను వివరించారు.మన్ కీ బాత్ కార్యక్రమం ప్రధాని నరేంద్ర మోడీకి మంచి పేరు తెచ్చిందని గుర్తు చేశారు. గ్రీన్ ఎకానమీ భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసిందని పేర్కొన్నారు. ఐఐపీఏ విశాఖ లోకల్ బ్రాంచ్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎన్. సాంబశివరావు అధ్యక్ష ఉపన్యాసం చేసారు. తర్వాత ఐఐపీఏ సెక్రటరీ ప్రొఫెసర్ పేటేటి ప్రేమానందం సంస్థ ముఖ్య అంశాలను వివరించారు. సభ అనంతరం వైవి అనురాధ ను శాలువాతో సత్కరించి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో విభాగ అధ్యాపకులు , స్కాలర్లు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# కస్తూరిబా విద్యాలయంలో ఆడపిల్లలను రక్షించండి కార్యక్రమం




**భీమునిపట్నం, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం మండలం గొల్లలపాలెం గ్రామంలో ఉన్న కస్తూరీబా గాంధీ బాలికల విద్యాలయంలో ' ఆడపిల్లలను రక్షించండి' అనే ప్రచార కార్యక్రమం జరిగింది. ఆడపిల్లలను రక్షించండి అనేది స్త్రీల హక్కులను పరిరక్షించడానికి మరియు సమాజంలో వారి సంక్షేమం కోసం పనిచేయడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన ప్రచారమని ,చాలా మంది ఆడపిల్లలు చదువుకోలేకపోవడం వల్ల చిన్న వయస్సులోనే పెళ్ళిళ్లు చేసేస్తున్నారని, మహిళలకు ఉన్న హక్కుల గురించి మాట్లాడితే వేధిస్తున్నారని, భ్రూణ హత్యలు , ఆడపిల్లల అత్యాచారాలు, ఈవిటీజింగ్ వంటి సంఘటనలు సమాజంలో జరుగుతున్నాయని, ఆత్మస్థైర్యంతో వాటిని అధిగమించుకుంటూ ముందుకు వెళ్లాలంటే ప్రతీ అమ్మాయి చదువుకోవాలి, ఉద్యోగాలు చేయాలి. ముఖ్యంగా బాల్య వివాహాలు జరగడం వల్ల శారీరకంగా, మానసికంగా బలహీనం అవుతారని అందువల్ల బాల్య వివాహాలు అరికట్టాలని తోటవీధి, భీమిలి డా.కళ్యాణ్ చక్రవర్తి యు పి హెచ్ ఎస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.నాగమణి , ఆర్.తాళ్ళ వలస ఎంపీహెచ్ ఈఓ మాట్లాడుతూ 'సేవ్ ది గర్ల్ చైల్డ్ ' ప్రచారం గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూహెచ్ఎస్ కే.లావణ్య ,గొల్లలపాలెం ఆశావర్కర్ ఎన్. నాగమణిలు మాట్లాడుతూ విద్యార్థినులకు ఉపయోగకరంగా ఈ కార్యక్రమం ఉందని ప్రిన్సిపల్ గంగా కుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కెజిబివి ని సందర్శించిన ఎస్ ఎస్ ఎ ఏపిసీ

**డుంబ్రిగుడ, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోనీ కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో జిల్లా ఎస్ఎస్ ఎ ఏపిసి డాక్టర్ స్వామి నాయుడు సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న భోజన మెనూ ను పరిశీలించి నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. మెనూ నాణ్యతగా ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం తరగతి గదుల్లో వెళ్లి విద్యార్థులకు బోధిస్తున్న విద్య ప్రమాణాలపై విద్యార్థులను అడిగి తెలుసుకునీ పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా బోధన చేయాలని సూచించారు. మెనూ అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె. భవాని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిమ్సర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** గీతం ఆసుపత్రి జిమ్సర్ ఆధ్వర్యంలో కీళ్ళనొప్పుల పై ప్రజలలో అవగాహన కల్పించడానికి ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. స్థానిక పెదజాలరి పేటలోని సామాజిక వైద్య కేంద్రంతో పాటు గీతం ఆసుపత్రి ఆవరణంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గీతం ఆసుపత్రి ఆర్థోపెడిక్ విభాగం అధిపతి డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో 62.35 మిలియన్ల జనాభా రకరకాల కీళ్ళ వ్యాధులతో బాధపడుతున్నారని ముఖ్యంగా 45 సంవత్సరాల పైబడిన వారిలో ఈ సమస్య అధికంగా ఉంటుందన్నారు. ఆర్థరైటిస్ ఎముకలు, వాటి కణజాలాలకు సంబంధించిన సమస్య అని ప్రజలకు వీటి పై సరిఅయిన అవగాహన లేక పోవడం వల్ల వ్యాధి తీవ్రత పెరిగిన తరువాత మాత్రమే వైద్యులను సంప్రదిస్తున్నారని పేర్కొన్నారు. పోషకాహార లోపాలు, ఉబకాయం, కీళ్ళమీద బరువు పడటం, ఒత్తిడి, నిద్రలేమి వంటి వివిధ కారణాల వల్ల కీళ్ళ సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. జిమ్సర్ ఆసుపత్రి ద్వారా కీళ్ళ వ్యాధుల చికిత్స మరియు కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలకు నవజీవన్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడిం చారు. కాగా ఉచిత వైద్య శిభిరానికి 120 మందికి పైగా రోగులు హాజరయ్యారు. కార్యక్రమంలో డాక్టర్ టి.రాజశేఖర్, డాక్టర్ సతీష్‌కుమార్, జిమ్సర్ ఆపరేషన్స్ హెడ్ డాక్టర్ బి. కార్తిక్ , సీనియర్ వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.


# సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు



**గాజువాక, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో తూర్పు కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్) ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై సోమవారం అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిదులు బొండా జగన్ మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సర్కార్ జీఎస్టీ తగ్గించడంతో దాని ప్రయోజనాలను రాష్ట్ర ప్రజలకు తెలియజెప్పాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారని అన్నారు.కొన్ని వస్తువులపై ట్యాక్స్ తగ్గించడం వల్ల దేశ ప్రజలకు భారీగా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ప్రగడ దానయ్య, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, జీవి రమణ, సుందర్ సునీల్, గ్రామ ప్రజలు,90 ప్లస్ అసోసియేషన్ సభ్యులు శివ ప్రసాద్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట రామిరెడ్డికి అథ్లెటిక్స్ లో రెండు స్వర్ణాలు

**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** నలబైవ నేషనల్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలు ఒడిస్సా రాష్ట్రం భువనేశ్వర్ కలింగ స్టేడియంలో ఈనెల 10 నుంచి 14 వ తేదీ వరకు జరుగు తున్నాయి. ఈపోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి అండర్ 20 పురుషుల విభాగంలో మెగిలి వెంకట రామిరెడ్డి 15వందల మీటర్లు, 8 వందల మీటర్ల పరుగులో పాల్గొం గోల్డ్ మెడల్స్ సాదించారు. ఈ సందర్భంగా విశాఖ అథ్లెటిక్స్ అసోసియేషన్, ఏపిఎ చైర్మన్ ఎం. నారాయణ రావు క్రీడాకారుని అభినందించారు. అలాగే కోచ్ కె. వెంకటరావు. వి. సుబ్బారావులకు ప్రశంసించారు. అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ సాదించా లన్నారు.






## ఉపాధి హామీ కూలీలకు ఇ కెవైసీ పూర్తిచేయాలి

### - నవంబరు నెల నుండి ముఖ అధారిత హాజరు తప్పనిసరి

### : జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబరు 13, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ కూలీలకు నవంబరు నెల నుండి ముఖ అధారిత హాజరు తప్పనిసరి కావున అందుకు అవసరమైన ఇ-కెవైసీ వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయం నుండి మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఉపాధి హామీ పధకంపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు నిర్దేశించిన లక్ష్యాలపై, వాటి సాధనపై సమీక్షించారు. సమావేశంలో జిల్లా కలక్టరు మాట్లాడుతూ నవంబరు నెల నుండి ఉపాధి హామీ కూలీలకు హాజరు వేయాలన్నా, వారికి డబ్బులు అందించాలన్నా ముఖ అధారిత హాజరు తప్పనిసరి అని అందువలన ఇ-కెవైసీ వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. నిర్దేశించిన లక్షాలు ప్రకారం పనులు పూర్తిచేయాలని తెలిపారు. ప్రతి మండలానికి ఒక మేజిక్ డ్రయిన్ పూర్తిచేయాలని, లక్ష్యం మేరకు ఉపాధి హామీ పధకం కూలీలను సమీకరించాలని, వారికి కనీస వేతనం అందేలా పనులు కల్పించాలని తెలిపారు. ఇంటి నిర్మాణాలకు సంబంధించి 90రోజుల పనిదినాలు కల్పించాలని తెలిపారు. పి ఎం ఎ వై 1.0 పధకం డిశంబరు 2025 నాటికి పూర్తికానున్నందున లబ్దిదారులు ప్రతి ఒక్కరు ఈ పధకాన్ని సద్వియోగం చేసుకొనేలా, వారికి లబ్ది చేకూరేలా పనులు పూర్తిచేయాలన్నారు. ఉపాధి హామీ పధకం ద్వారా 2000 ఎకరాలలో పండ్ల మొక్కలు నాటడం లక్ష్యం కాగా లక్ష్యానికి మించి 2050 ఎకరాలలో పనులు చేయడం జరిగిందని వాటిని సంబంధిత యాప్ నందు నమోదుచేయాలని తెలిపారు. మండలాలకు మంజూరు చేసిన నీటికుంటలు, పశువుల షెడ్లు పనులు మొదలు పెట్టి పూర్తిచేయాలని తెలిపారు. సోషల్ ఆడిట్ లో గుర్తించిన రికవరీలు వసూలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3లక్షల ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమానికి జిల్లా స్థాయి కార్యక్రమం పాయకరావుపేట మండలం నామవరం గ్రామం లే అవుట్ లో నిర్వహించడం జరుగుతుందని, కావున లే అవుట్ లో మౌళిక సదుపాయాలు పూర్తిచేయాలని సంబంధిత శాఖల అదికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమం నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో గృహనిర్మాణశాఖ ప్రోజెక్టు డైరెక్టరు శ్రీనివాస్, డుమా పిడి పూర్ణిమాదేవి, డిపిఒ సందీప్ ఇతర అదికారులు, మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## పరవాడ పీజీఆర్ఎస్ లో 13 ఫిర్యాదులు



**పరవాడ, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** మీకోసం/పి జి ఆర్ ఎస్ కార్యక్రమం మండల స్థాయి అధికారులతో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. దీనికి మండల స్థాయి అధికారులు అందరూ హాజరై ఫిర్యాదుదారుల నుండి మొత్తం 13 పిర్యాదులు తీసుకున్నారు. వీటి విషయమై తాసిల్దార్ నాగరాజ్ తెలిపిన వివరాలు మేరకు గ్రామాలలో ఎక్కువగా భూమి సమస్యలు, తాడి గ్రామం నుండి వికలాంగుల పింఛను కొరకు, పేదముషిడివాడ లో ఎంజిఎన్ఆర్జిఎస్ లో సిసి రోడ్డు నిర్మాణం చేసిన లో ఇంకా డబ్బులు రాలేదని వంటి ఫిర్యాదులు అందజేసారని తెలిపారు. మొత్తం పిర్యాదులు పి జి ఆర్ ఎస్ పోర్టల్ నందు నమోదు చేసి రసీదులు అందించమని అన్నారు .సంబంధిత ఫిర్యాదులపై అధికారులు విచారణ నిర్వహించి చర్యలు తీసుకుంటారని అన్నారు.

## నకిలీ మద్యం పై సిబిఐ విచారణ జరిపించాలి



### : వైకాపా నియోజకవర్గ ఇంచార్జ్ కంబాల జోగులు.

**పాయకరావుపేట, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో నకిలీ మద్యం ఏరులై పారుతుందని, నకిలీ మద్యం సేవించి అనేకమంది మృత్యువాత పడుతున్నారని తక్షణమే ఈ నకిలీ మద్యం వ్యవహారం పై సిబిఐ విచారణ జరిపించాలని వైకాపా మాజీ ఎమ్మెల్యే, పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జ కంబాల జోగులు డిమాండ్ చేశారు.వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నకిలీ మద్యం పై వైకాపా నాయకులు నిరసన ర్యాలీలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేటలో కంబాల జోగులు ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు వై జంక్షన్ నుండి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం ఎక్సైజ్ శాఖ సి.ఐ జి.శ్రీనివాస్ కు వైకాపా నాయకులు డిమాండ్లతో కూడిన పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి చిక్కల రామారావు, అనకాపల్లి జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా,నాలుగు మండలాల అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు,శీరం నరసింహమూర్తి,మధు వర్మ, కిలాడ శ్రీనివాసరావు,ధనిశెట్టి బాబురావు,ఉప సర్పంచ్ జగతా శ్రీను,పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి బాబి,వైకాపా సర్పంచులు,ఎంపీటీసీలు, అనుబంధ విభాగాల సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కించుమండలో కష్టాల కొలిమి



- కనీస సౌకర్యాలు లేక గిరి'జనం' విలవిల
- రహదారి సౌకర్యం లేక అభివృద్ధికి దూరం
- ఏ అవసరం వచ్చిన కొండ దిగాల్సిందే
- రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు విజ్ఞప్తి



**దేవరాపల్లి, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు గడిచిన కనీస సౌకర్యాలకు నోచుకోని గ్రామం కించుమండ. అరణ్యం మధ్యలో గ్రామం నిండా చిన్న తాటాకు గుడిసెలతో కించుమండ గిరిజనులు జీవనం సాగిస్తున్నారు. తమ గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడానికి రహదారి లేకపోవడమే కారణమని గుర్తించిన ఈ గ్రామ గిరిజనులు ఎన్నో ఏళ్లుగా రోడ్డు సౌకర్యం కల్పించాలని మొరపెట్టుకుంటున్నారు. వీరి గోడు అరణ్యరోదనగానే మిగిలింది తప్ప పరిష్కారానికి నోచుకోలేదని గ్రామస్తులు కన్నీటి పర్యంతమవుతున్నారు. దేవరాపల్లి మండలం గరిసింగి పంచాయతీ కించుమండకు చేరుకోవాలంటే మూడు కిలోమీటర్ల పైగా రాళ్లు మార్గం, పొదల నడుమ నడవాల్సిందే. వాహనాలు దరిదాపుల్లోకి కూడా చేరిన ఈ గ్రామంలో 13 గుడిసెల్లో 51 మంది గిరిజనులతో నివాసం ఉంటున్నారు. ఈ గ్రామం ఇతర పల్లెల కన్నా అరణ్యానికి దగ్గరగా ఉంది. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో కించుమండ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో 15 మంది బాలబాలికలు ఉంటే వారిని తల్లిదండ్రులు పర్వతదారుల్లో రోజు బడికి పంపలేని దుస్థితిలో బంధువుల ఇళ్లలో ఉంచి చదివిస్తున్నారు. అయితే తమ పిల్లలు వారి ఇళ్లల్లో ఉండడం వల్ల ఇబ్బందిగా ఉందని ఆత్మీయ బంధువులే విసుకుంటున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇక అనారోగ్యం వచ్చిన ఏ ఇతర అత్యవసర సమయాల్లోనైనా గ్రామం దాటాలంటే కష్టమే. కొండ మార్గంలో పొదల మధ్యలో నుంచి, రాళ్లు రప్పలు ఎక్కి దిగుతూ కాలినడకన వెళ్లాల్సిందే తప్ప మరో మార్గం లేదు. ఇక రేషన్, పెన్షన్ కోసం ఆరు కిలోమీటర్ల దూరం నడక తప్ప వేరే మార్గం లేదు. వర్షాలు పడితే గ్రామం పూర్తిగా మిగతా ప్రపంచంతో సంబంధం కోల్పోతుంది. తమ సమస్యలపై పలుమార్లు కలెక్టరేట్లో వినతి పత్రాలు సమర్పించినా ఎలాంటి స్పందన రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోడు వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్న వీరు, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలోని పనులు కల్పించాలని కనీసం రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. రాజకీయ నాయకులు ఓట్లు సమయంలో మాత్రమే వస్తారని తర్వాత కనిపించరని ఆ గ్రామస్తులు వాపోతున్నారు. తమ బ్రతుకులు మార్చే ప్రయత్నం ఎవరు చేయడం లేదని గ్రామ పెద్దలు ఆవేదన చెందుతున్నారు. డోలిమాతలు లేని గిరిజన గ్రామాల సహకారమే లక్ష్యమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమకు కొండంత దిక్కుగా, వెలుగు చుక్క గా ఉందని వారు ఆశాభావంతో ఉన్నారు. ముందుగా రోడ్డు సౌకర్యం కల్పనతో తమకు మంచి రోజులు రావాలని ఆశగా ఎదురుచూస్తున్నారు. గిరిజన మహిళ సింగారపు లక్ష్మి మాట్లాడుతూ అనారోగ్యం పరశువ సమయాల్లో వైద్యం కోసం వెళ్లాలంటే నానా యాతన పడాల్సి వస్తుందని, కొండ దిగేలోపే దారిలోనే ప్రాణాలు పోయే దుస్థితి ఉందన్నారు. వర్షం పడితే రేషన్ కూడా తెచ్చుకోలేం అన్నారు. గిరిజనుడు కంచర శ్రీను మాట్లాడుతూ విద్య, వైద్యం, రేషన్, పెన్షన్, చదువు ఇలా ఎటువంటి అవసరమైన కొండదిగాల్సిందే, అనారోగ్యం చేస్తే డోలిమాతలే శరణ్యమన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా కనికరించి తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని

## బకరా... సర్పంచ్

- సెంట్రల్ పార్క్ శంకుస్థాపనలో కొత్తూరు సర్పంచ్ కు అవమానం
- ఎస్సీ మహిళ సర్పంచ్ కావడంతో చీదరింపా!
- రూ.నాలుగున్నర కోట్ల అభివృద్ధి పనుల శిలాఫలకంలో కానరాని సర్పంచ్ పేరు
- నామోషీయా లేక వైసీపీ సర్పంచ్ అని చులకనా?



**అనకాపల్లి, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** దేశానికి పట్టుకొమ్మలు పంచాయతీలు. గ్రామ స్వరాజ్యం మా విధానం కూటమి నేతలు పలికిన పలుకులు ఇవి. కట్ చేస్తే ఒక మహిళా సర్పంచ్ ను ఉడా అధికారులు, కూటమి నాయకులు బకారా ను చేసి అవమానించారు. సదరు సర్పంచ్ మహిళ కావడం, అందునా దళిత వర్గానికి చెందినది కావడం విశేషం. జిల్లాలోని అనకాపల్లి మండలం కొత్తూరు మేజర్ పంచాయతీ గ్రామ సర్పంచ్ కు కూటమి ప్రభుత్వం నుంచి ఘోర అవమానమే ఎదురైంది. గ్రామ పంచాయతీ పరిధిలో వీఎంఅర్డీఏ సెంట్రల్ పార్క్ పేరుతో నాలుగున్నర కోట్ల నిధులతో నిర్మాణ పనుల ప్రారంభానికి శంకుస్థాపన కార్యక్రమం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కాని గ్రామ ప్రధమ పౌరురాలికి ఇవ్వాల్సిన గౌరవం దక్కలేదు. సదరు అభివృద్ధి కార్యక్రమానికి అధికారులు ఏర్పాటు చేసిన శిలాఫలకంలో ఎక్కడా సర్పంచ్ పేరు లేకపోవడం గమనార్హం. వీఎంఆర్డీఏ అధికారులు పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కీలకమైన సర్పంచ్ ను విస్మరించడం ఎంతవరకూ సమంజసం. కేవలం ఎస్సీ మహిళ అని చులకనగా చూసారా ? లేక వైఎస్సార్ సీపీ సర్పంచ్ అని తీసిపారేసారా ? కారణం ఏదైనా కూటమి నేతలు ఘోరంగా అవమానించడం హేయమైన చర్యగా పలువురు ఎస్సీ సామాజిక వర్గీయులు మండిపడుతున్నారు. గ్రామ సర్పంచ్ సప్పారపు లక్ష్మీ ప్రసన్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందింది. నాటి నుంచి వైఎస్సార్ సీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. కాగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎర్పాటైన తర్వాత మండలంలోని మెజారిటీ సర్పంచులు కూటమి నాయకుల మాయమాటల వలలో పడి ఆ పార్టీల కండువా ధరించకుండా పంచాయతీల అభివృద్దిని ద్రుష్టిలో ఉంచుకుని కూటమి నీడకు చేరారు. నాటి నుంచి కూటమి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. అయినప్పటికీ కూటమి నాయకులు తమ చెంతకు చేరిన వైసీపీ సర్పంచుల పట్ల చులకన భావంతో ఉంటూ గడ్డిపరక మాదిరిగా తీసిపారేస్తున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా కూటమి పెద్దలు సర్పంచులకు తగిన గౌరవం ఇవ్వాలని, గ్రామ ప్రధమ పౌరులుగా సర్పంచ్ లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని నియోజకవర్గంలోని సర్పంచులు కోరుతున్నారు.




## అంతర్జాతీయ బాలిక దినోత్సవ పోటీల్లో విజేతలకు బహుమతులు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలు విజేతలకు సోమవారం బహుమతులు అందజేశారు. పాలకొండలోని వెంకంపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ రంగలక్ష్మి హాజరైన బహుమతులు అందజేశారు. వ్యాస రచనలో శ్రావణి, నిరోష, రాజ్యలక్ష్మి, రన్నింగ్‌లో దుర్గా చాందిని, ప్రీతి, మౌనిషా, షార్టపుట్‌లో దుర్గా చాందిని, మౌనిషా, శ్రావణి విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో లీగల్ ఆఫీసర్ శ్రీధర్, సచివాలన అడ్మిన్ రవిత్రయిని, ప్రమీల, ఇన్‌చార్జి హెచ్‌టం పుష్పనాథం, నాగమణి, పరాంకుశంనాయుడు, జీవరత్నం, గౌతమి, భాస్కరరావు, గోపి, రామ్‌లాల్, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు సత్వరమే పరిష్కారం కావాలి

**➪ అర్జీదారులు సంతోషంగా ఇంటికి వెళ్లాలి ➪ దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి**





**పార్వతీపురం, అక్టోబర్ 13 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీజీఆర్ఎస్ ) ద్వారా అందిన సమస్యలను సత్వరమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులు తమ సమస్యల పరిష్కారంతో సంతోషంగా ఇంటికి వెళ్లాలని అన్నారు. రెవిన్యూ సమస్యల సత్వర పరిష్కారం కొరకు ప్రత్యేకంగా క్లినిక్ ప్రారంభించిన సంగతిని కలెక్టర్ గుర్తుచేశారు. అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యధోరణి పనికిరాదని అధికారులకు స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని 112 మంది అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు,రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, గృహాల మంజూరు, పింఛన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూవివాదాలు తదితర సమస్యలకు పరిష్కారాన్ని కోరుతూ కలెక్టరుకు తమ అర్జీలను అందించారు. ఇందులో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, పవార్ స్వప్నల్ జగన్నాధ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి భాగస్వామ్యమై జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. అర్జీలను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మూడో విడత భూ సర్వేకు రికార్డులన



**సీతానగరం అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** మండలంలో మూడో విడత భూ సర్వేకు సంబంధించి రికార్డులను రాష్ట్ర పరిశీలకులు కే సూర్యరావు పరిశీలించారు. ఈ మేరకు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం భూ సర్వే సంబంధించి రెవిన్యూ అధికారుల నుండి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములు సర్వే చేయడం జరుగుతుందన్నారు అనకాపల్లి. కాకినాడ, పార్వతిపురం మన్యం జిల్లాలో ఉండే భూములను తనకు కేటాయించిన జిల్లాల్లో భూ రిసర్వే పనులు ఏ మేరకు జరుగుతున్నయో ఎంతవరకు అనేది పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మన్యం జిల్లా భూ సర్వే అధికారి పి లక్ష్మణరావు మాట్లాడుతూ జిల్లాలో 43 గ్రామాలలో 27,380 ఎకరాలు భూమిని గుర్తించి ఇందులో ప్రైవేటు భూమి 18.788 ఎకరాల ప్రైవేట్ భూమిని గుర్తించామని ఇప్పటివరకు 5.383 ఎకరాల భూమి సర్వే అయిందని మిగతా 13.450 ఎకరాలు సర్వే మరో 33 రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందని ఈనెల మూడు నుంచి ఈ సర్వే ప్రారంభమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఎల్ శ్రీనివాసరావు సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15న ఉచితంగా క్యాన్సర్ వైద్య పరీక్షలు

**– ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్**



**సీతంపేట అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన సీతంపేట ఏరియా ఆసుపత్రిలో జెమ్స్ ఆసుపత్రిలోని ప్రముఖ వైద్యుల ద్వారా ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ద్వారా క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకు అవసరమయ్యే మోమోగ్రఫి, అల్ట్రా సౌండ్, పాప్ స్మియర్ టెస్ట్, చెస్ట్ ఎక్సరే వంటి పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. రాగోలు జెమ్స్ ఆసుపత్రి నుంచి ప్రముఖ ఆంకాలజిస్ట్ వైద్యులు ఈ వైద్య శిబిరంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సీతంపేట ఐటిడిఏ పరిధిలోని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా పీవో తెలిపారు.

## నాణ్యమైన మద్యం అందించేందుకు ప్రొహిబిషన్& ఎక్సైజ్ శాఖ నిబద్ధతతో పనిచేస్తున్నాయి

**– ప్రొహిబిషన్&ఎక్సైజ్ స్టేషన్ సిఐ డి.పద్మావతి**



**బలిచి పేట, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నూతన మద్య విధానం అమలులోకి వచ్చినప్పటి నుంచి నాణ్యమైన మద్యం అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ నిబద్ధతతో పనిచేస్తున్నాయి ప్రొహిబిషన్&ఎక్సైజ్ స్టేషన్ సిఐ డి. పద్మావతి ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు విజయనగరం ప్రొహిబిషన్&ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ వారి ఆదేశాల మేరకు సీతానగరం ప్రొహిబిషన్&ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం షాపులు నందు పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించి మద్యం నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించాక అక్కడికక్కడే నమూనాలను పరీక్షించి ఆ తరువాత రసాయన విశ్లేషణ నిమిత్తం విశాఖపట్నంలో గల ఎక్సైజ్ లేబరేటరీ కి పంపించడం జరుగుతుంది. ఇందులో భాగంగా గత అక్టోబర్ నుంచి సెప్టెంబర్ వరకు సీతానగరం ప్రొహిబిషన్&ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సీతానగరం, బలిజిపేట, గరుగుబిల్లి మండలాల్లో గల 12 లైసెన్స్ ప్రైవేట్ మద్యం షాపుల నుండి నమూనాలను సేకరించి నివేదికలను తెప్పించడం జరిగింది నివేదికలో ఇచ్చిన వివరాలను బట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ సరఫరా చేస్తున్నటువంటి మద్యం పూర్తి నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నట్టుగా వెల్లడైంది ఈ నెలలో గత వారం రోజుల నుంచి స్టేషన్ పరిధిలో అన్ని షాపులలో మద్యం నాణ్యత కోసం స్పాట్ టెస్టులు నిర్వహించడం జరిగింది మరియు సాంపిల్స్ ని విశాఖపట్నం లేబరేటరీ కి పంపించడం జరిగింది. ఇక మీదట కూడా ప్రతి నెల అన్ని షాపుల నందు నమూనాలను సేకరించి పరీక్షించడం ద్వారా మద్యం యొక్క నాణ్యతను తెలుసుకోవడం జరుగుతుంది. మరియు ఈ సందర్భంగా వినియోగదారులకు ఎవరికైనా మద్యం నాణ్యతకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే మా టోల్ ఫ్రీ నెంబరు 14405 కి ఫిర్యాదు చేయవచ్చునని ఆమె తెలియజేశారు.

## చినభోగిలి, లచ్చయ్యపేటలో వైసిపి గ్రామ రచ్చబండ



**సీతానగరం అక్టోబర్ 13 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడానికి వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పార్వతీపురం నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు ఆధ్వర్యంలో 3వ రోజున ముమ్మరంగా కొనసాగుతుంది. సోమవారం కార్యక్రమంలో భాగంగా మండలం చినభోగిలి . లచ్చయ్యపేట గ్రామాలలో పర్యటించి ప్రజా ప్రతినిదులు, నాయకు, ప్రజలు సమక్షంలో రచ్చబండ కార్యక్రమం ద్వారా గ్రామాల ప్రజల మద్దతు కోరుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రతీ పేద కుటుంబానికి ప్రభుత్వ ఉచిత వైద్యం, విద్య అందించాలన్నదే గత వైసిపి ప్రభుత్వం లక్ష్యం ఐతే నేడు కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయాలని చూస్తుంది అని గ్రామ పంచాయతీల స్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాల కమిటీల నిర్మాణం పూర్తి, వారి ఆధ్వర్యంలోనే భవిష్యత్ గ్రామ అభివృద్ధి పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు కిషోర్. బలగా శ్రీరాములు. కురమాన శీను తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సమయ పాలన పాటించని సిహెచ్‌సి డిసిఎస్

## – ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్



**నెల్లిమర్ల, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** ఆసుపత్రిని పర్యవేక్షించాల్సిన సామాజిక ఆరోగ్యకేంద్రం డిసిఎస్ తిరుమలాదేవి సమయపాలన పాటించడం లేదని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ అన్నారు. నెల్లిమర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద సోమవారం ఏపీ మెడికల్ కాంట్రాక్టు ఎప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బుగత అశోక్ మాట్లాడుతూ ప్రతి రోజూ ఉదయం 9 గంటలకు రావాల్సిన డిసిఎస్ 12 గంటలకు వస్తే రోగులకు సరైన వైద్యం అందుతుందా లేదని ఎవరు పర్యవేక్షిస్తారని ప్రశ్నించారు. లక్షల్లో జీతాలు తీసుకుంటున్నవారికి నిబంధనలు వర్తించవా అని అన్నారు. బాధ్యత గల డిసిఎస్ సమయ పాలన పాటించకుండా రూ.10 వేలు జీతం తీసుకుంటున్న వర్కర్లను వేధించడం ఎంతవరకూ సబవు అని చెప్పారు. ఇదేమటని ప్రశ్నిస్తే ఉద్యోగాలు తీసేస్తామని బెదిరించడం దారుణ మన్నారు. తొలగించిన ఇద్దరు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి గేటు బాగులేదు, ప్రహరీ కూలిపోయింది, వర్షం పడితే వార్డుల్లోకి నీరు వస్తోంది, కొత్త ఆసుపత్రి నిర్మాణం పూర్తి కాలేదు, పాత ఆసుపత్రిలో బెడ్స్ చాలకు వరండాలో రోగులను ఉంచుతున్నారు ఈ సమస్యలపై దృష్టి సారించకుండా ఎన్నో ఏళ్లుగా తక్కువ జీతానికి విధులు నిర్వహిస్తున్న వర్కర్లను వేరే ఆసుపత్రులకు బదిలీ చేయడానికి ప్రయత్నం చేయడం, తొలగింపు చర్యలకు పాల్పడడం దారుణమన్నారు. వర్కర్లకు రెండు నెలలు బట్టి జీతాలు అందడం లేదని, అలాగే పిఎఫ్ఈఎస్ఐ సౌకర్యం లేదు సెలవులూ కూడా వర్తించడం లేదన్నారు. ప్రభుత్వం వర్కర్లకి రూ.18500 జీతం ఇవ్వమంటే కాంట్రాక్టు ఇవ్వడం లేదన్నారు. చాలిచాలని జీతాలతో పనిచేస్తున్న వర్కర్లను బదిలీ చేసి వారికి ఛార్జీలు ఇస్తాననడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా సమస్యలపై దృష్టిసారించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# నారావారి నకిలీ లిక్కర్‌తో.. నకిలీ మద్యాంధ్రప్రదేశ్‌గా ఏపీ మారిపోయింది

## నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చంద్రబాబు చెలగాటం: మాజీ ఎమ్మెల్యే శంబంగి

**బొబ్బిలి, అక్టోబర్ 13: మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా, బొబ్బిలి నియోజకవర్గంలో నారా వారి కల్తీ ఎన్ బ్రాండ్ మద్యం సీసాలకు నిరసనగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట మాజీ ఎమ్మెల్యే, బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి శంభంగి వెంకట చిన్న అప్పల నాయుడు ఆధ్వర్యంలో సోమవారం భారీ ఎత్తున ర్యాలీ నిర్వ హించారు. ఈ మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో నిరసన.కల్తీ మద్యం అరికట్టాలి,కల్తీ మద్యం సీఎం డౌన్ డౌన్, నారా వారి సారా అరికట్టాలి అంటూ నినాదాలు, కూటమి ప్రభుత్వ నేతల్ని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాజీ ఎమ్మెల్యే, బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి సంబంగి వెంకట చిన్న అప్పల నాయుడు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కూటమి ప్రభు త్వం ఏర్పడినప్పుడు నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు






నాయుడు మద్యానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన మీరు, ఇప్పుడు నకిలీ లిక్కర్ వ్యవహారంలోనూ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్న పోతున్నారని విమర్శించారు.ములకలచెరువులో మీ పార్టీ నాయకులు ఏకంగా కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీయే పెట్టి సప్లై చేసిన ఘటన రాష్ట్రంలో మద్యం అక్రమాలకు నిదర్శనంగా నిలుస్తోంది. రాష్ట్రానికి సంపద పెరగడం సంగతేమోకాని,లిక్కర్ సిండికేట్లతో,నకిలీ మద్యం తయారీల ద్వారా,ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి మీ పార్టీనాయకులు గడిం చిన అక్రమ సంపాదనను పైనుంచి కిందివరకూ వీరంతా పంచుకుంటున్నారని, వ్యవస్థీకృతంగా ఈ దందా కొనసాగుతోంది అన్నారు. మీ లిక్కర్ సిండికేట్లకు, గ్రామ స్థాయి వరకూ విస్తరించిన బెల్టుషాపుల మాఫియాలకు,కల్తీ మద్యం వ్యాపారానికి అడ్డురాకూడదనే ఉద్దేశంతోనే ఒక వ్యూహం ప్రకారం మీరు ప్రభుత్వ మద్యం దుకాణాలపై విష ప్రచారం చేశారు.ఉద్దేశ పూర్వకంగా వాటిని తీసివేసి, వాటి స్థానంలో మీ సిండికేట్లకు అప్పగించారు. మద్యం దుకాణాలు టీడీపీ వాళ్లవే, బెల్టుషాపులు టీడీపీ వాళ్లవే ఇల్లీగల్ పర్మిట్ రూమ్‌లు టీడీపీ వాళ్లవే, అక్రమ మద్యం తయారీ దారులు కూడా టీడీపీ నేతలే. వాళ్లు తయారుచేస్తారు,ఆ తయారు చేసిన దాన్ని మీ వాళ్లే, మీ షాపులద్వారా,మీ బెల్టుషాపుల ద్వారా అమ్ముతారు అలా వచ్చిన డబ్బును వాటాలు వేసుకుని పంచుకుంటారు. రాష్ట్రంలో ప్రతి మూడు బాటిళ్లలో ఒకటి కల్తీ మద్యమేనన్న వార్తలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎంపిపి శంభంగి లక్ష్మి, రామభద్రపురం జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి,బుడా మాజీ చైర్మన్ ఇంటి గోపాలరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు, కౌన్సిలర్‌లు రమాదేవి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# వివోఏలను రాజకీయ కారణాలతో తొలగించొద్దు

## బొబ్బిలి వెలుగు ఆఫీస్ వద్ద ధర్నా – సిఐటియు

**బొబ్బిలి, అక్టోబర్ 14: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం పారాది గ్రామంలో ఉత్తరావల్లి ఉమావెంకటేశ్వరిని రాజకీయ కారణాలతో తొలగింపునకు వ్యతిరేకంగా పొదుపు సంఘాల మహిళలతో కలిసి వెలుగు ఆఫీస్ ముందు సోమవారం ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. శంకర్రావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి గోపాల్ మాట్లాడుతూ ఏ అవినీతి ఆరోపణలు లేకుండా నిజాయితీగా పనిచేస్తున్న వివోఏని రాజకీయ కారణాలతో తొలగించడం అన్యాయమని అన్నారు. తొలగించాలంటే గ్రామ సమైక్య సంఘం తీర్మానం ఉండాలి. ఆమెకు ముందుగా నోటీసు ఇవ్వాలి ఏ పద్ధతి పాటించకుండా అధికారం అడ్డం పెట్టుకొని ఊర్లో ఉన్న అధికార పార్టీకి చెందిన వ్యక్తులు ఒక చిన్న ఉద్యోగిని తొలగించడం సరైంది కాదని అన్నారు. జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమక్షంలో సిఐటియు సంఘంతో జరిగిన చర్చల్లో రాజకీయ కారణాలతో ఎవరిని తొలగించమని వివో ఎలు తప్పు చేస్తే గ్రామ సమైక్య సంఘం తీర్మానంతో పిడి అనుమతితో తొలగిస్తామని హామీ ఇచ్చారు.



మంత్రిగారి ఇచ్చిన హామీకి భిన్నంగా బొబ్బిలి మండలంలో రాజకీయ కారణాలతో తొలగిస్తున్నారని అన్నారు. రాజకీయ కారణాలతో వివోఏలు తొలగింపు ఆపకపోతే జిల్లా అంతా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అంబేద్కర్, భవాని, బంగారమ్మ, చైతన్య, ఇందిరా, లలితదేవి, కృష్ణవేణి, వెంకటేశ్వర, తదితర పొదుపు సంఘాలు పాల్గొన్నాయి.

# సీతారామ ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం



**రామభద్రపురం, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** రామభద్రపురం మేజర్ పంచాయతీలో శ్రీరాంనగర్ కాలనీలో సీతారామ ఆలయ నిర్మాణానికి విగ్రహాల ఏర్పాటుకు బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయనా లక్ష రూపాయలు సంత నిధులను అందించారు లక్ష రూపాయలను రామభద్రపురం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర తెదేపా కార్యనిర్వక కార్యదర్శి చింతల రామకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేబీ నాయన బొబ్బిలి నియోజకవర్గం లో అనేక దేవాలయాలకు వితరణ అందించి ఆదుకున్నారని అన్నారు సొంత నిధులతో అనేక గ్రామాల్లో రహదారులు బోర్లు దేవాలయాల అభివృద్ధికి సొంత నిధులు అందించారని రామకృష్ణ అన్నారు.

# ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం



**బాడంగి, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఇకపై మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం “ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహించబడనుందని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు సోమవారం ఆయన అన్ని డిపార్ట్మెంట్లకు చెందిన అధికారులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలను నేరుగా అధికారుల సమక్షంలో వివరించి తక్షణ పరిష్కారం పొందే అవకాశం కలుగుతుంది. జిల్లా కేంద్రానికి వెళ్లకుండానే స్థానిక స్థాయిలోనే సేవలు పొందడం వలన ప్రజలకు సమయం మరియు రవాణా ఖర్చులు ఆదా అవుతాయి.ప్రజల సౌలభ్యార్థం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోనేటట్లు గ్రామస్థాయి అధికారులందరూ కూడా ఈ సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలని ఎంపీడీవో సూచించారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలు

## – కెనరా బ్యాంకు జనరల్ మేనేజర్ విజయలక్ష్మి



**విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని కెనరా బ్యాంకు జనరల్ మేనేజర్ విజయలక్ష్మి తెలిపారు. జామి మండలకేంద్రంలో మెయిన్ రోడ్డులో కెనరా బ్యాంకు బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ జామి మండలం చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు సేవలు అందించాలనే లక్ష్యంతో జామిలో కెనరా బ్యాంకు బ్రాంచ్ ను ఏర్పాటు చేశామని చెప్పారు. బ్యాంకు సేవలను ప్రజలు వినియోగించుకొని బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు విజయనగరం రీజనల్ మేనేజర్ కె. వినోద్, రాజాం మున్సిపల్ కమిషనర్ జె.రామప్పలనాయుడు, జామి ఎంఇఓ జయశ్రీ, కెనరా బ్యాంకు జామి బ్రాంచ్ మేనేజర్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## పాత రేగ గ్రామం నుండి నలుగురు గురువులుగా ఎంపిక






**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో పాత రేగ గ్రామానికి చెందిన నలుగురు ఉపాధ్యాయులకు ఎంపిక అవ్వడంతో గ్రామం ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు ఉపాధ్యాయుల శిక్షణ పూర్తి చేసుకుని నేడు విధుల్లో చేరారు వీరు పేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదవడంతో ఉపాధ్యాయులుగా ఎంపిక అవడంతో వారి యొక్క తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఎంపికైన వారిలో పొట్నూరు నారాయణరావు గొట్టాపు ఈశ్వరరావు ఆవు గడ్డి ధనం పెదగాడ సంధ్యారాణి.

## దీపావళి సామాన్లు అమ్మేవారు జాగ్రత్తలు తీసుకోవాలి

**– ఆర్డీవో రామ్మోహనరావు**



**బొబ్బిలి, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** దీపావళి సామాన్లు అమ్మేవారు పలు జాగ్రత్తలు తీసుకోవాలని బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు తెలిపారు.రెవిన్యూ డివిజనల్ అధికారి వారు సోమవారం కార్యాలయం లో తాత్కాలిక గురించి క్రాకెర్స్ అమ్మేవారికి సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫైర్ సేఫ్టీ సూచనలు ఇచ్చి యున్నారు. తాత్కాలిక షాప్స్ వద్ద వాటర్ డ్రమ్స్ ఇసుక ఉండాలి.

**సిసి కెమెరాస్ ఉండాలి :** షాప్ కి షాప్ కి ఒక కారు తిరిగేంత స్థలం ఉంచాలని చెప్పారు. గ్రామాలలో ఎక్కడ కూడా పెరిమిషన్ లేకుండా క్రాకర్స్ విక్రయించకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం



**బొబ్బిలి, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘ కార్యాలయంలో రెవిన్యూ విభాగపు సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం వారి మార్గ నిర్దేశ కాలనీ అనుసరించి పురపాలక సంఘాలకు ఆర్థిక పురోగతి చేకూర్చుటలో భాగంగా పట్టణ పరిధిలో గల అసెస్మెంట్లకు వందశాతం ఇంటింటి సర్వే చేయించి, కొత్తగా ఇంటి పన్నులు వేయుట మరియు ఇదివరకే ఉన్నటువంటి అసెస్మెంట్లను అడిషనల్ ఆల్టరేషన్ చేయుట తదితర అంశాలకు సంబంధించి జరుగుతున్న సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేను త్వరితగతిన పూర్తిచేసి పన్నులు విధించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అన్ని సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలు, రెవెన్యూ విభాగపు సిబ్బంది, రెవెన్యూ ఇన్స్పెక్టర్, రెవెన్యూ అధికారులు నాగరాజు, సురేష్ పాల్గొన్నారు.

# కల్తీ మద్యం విక్రయించి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం

### నెల్లిమర్ల నియోజకవర్గ వైసిపి పరిశీలకులు నాయుడు బాబు




**నెల్లిమర్ల, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** విచ్చల విడిగా కల్తీ మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతుందని నెల్లిమర్ల నియోజకవర్గ వైసిపి పరిశీలకులు నెక్కల నాయుడు బాబు అన్నారు. కల్తీ మద్యంపై నెల్లిమర్ల ఎక్సైజ్ కార్యాలయం వద్ద వైసిపి ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సిఐ వెంకటరావుకి వినతిపత్రం అందించారు. కార్యక్రమానికి వైసిపి మండల అధ్యక్షులు, జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, నగరపంచాయతీ అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు, భోగాపురం మండలం పార్టీ అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, పిన్నింటి తమ్మినాయుడు, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ హాజరయ్యారు. నాయుడు బాబు మాట్లాడుతూ వైసిపి హయాంలో ప్రభుత్వ మద్యం షాపుల ద్వారా నాణ్యమైన మద్యం విక్రయించారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత వేలం పాట ద్వారా మద్యం షాపులు కేటాయించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసి బెల్టు షాపుల ద్వారా మద్యం విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని అన్నారు. పార్టీ పెద్దల సహకారంతో కల్తీ మద్యం విక్రయాలు చేపట్టిన టిడిపి నాయకులు వేల కోట్ల రూపాయలు జేబుల్లో వేసుకుంటున్నారని అన్నారు. పైగా కల్తీ మద్యం కేసులో టిడిపి నాయకులు అడ్డంగా దొరికితే దాన్ని వైసిపి నాయకులకు ఆపాధించడానికి చూస్తున్నారని చెప్పారు. వైసిపి హయాంలో పేద ప్రజలకు వైద్యం, వైద్య విద్యను అందుబాటులోకి తేవడానికి 17 మెడికల్ కళాలలు మంజూరు చేస్తే వాటిని ప్రయివేటీకరణ చేయడానికి కూటమి ప్రభుత్వం జీఓ జారీ చేసిందని చెప్పారు. గ్రామాలలో బెల్టుషాపులను అరికట్టకుండా బ్రాందీ షాపులకు ఫర్మిట్ రూంలను ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఇచ్చి మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు మత్స సత్యనారాయణ, వైసిపి ఎస్సీఎల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, వైసిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధికార ప్రతినిధి దవళ లక్ష్మణరావు, ఎఎంసి మాజీ చైర్మన్ చిక్కాల అరుణ కుమారి, కౌన్సిలర్ బూర సుజాత, నాయకులు దంతులూరి గిరిబాబు, కోట్ల పైడినాయుడు, అంబళ్ల కిరణ్, మజ్జి గణేష్,లెంక గోవిందరావు, అట్టాడ శ్రీను, గుంటమాని రాజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాముది ముమ్మాటికి హత్యే.. ఆరోపిస్తున్న మృతుడి తల్లిదండ్రులు



**చీపురుపల్లి, సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ :** ఇటీవల బావిలో శవమై తేలిన ఎలకల రాము ది ముమ్మాటికి హత్యే నని మృతుడు తల్లిదండ్రులు ఆరోపించారు. స్థానిక పోలీస్ స్టేషన్ కి మృతుడు తల్లిదండ్రులు, బంధువులు అధిక సంఖ్యలో చేరుకొని ఎస్ ఐ కి సోమవారం ఫిర్యాదు చేశారు. తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడనే అనుమానంతో తన వద్ద పని చేసిన ఎలకల రాము (26) తన కుమారుడిని పని ఇచ్చిన యజమాని వండాన సన్యాసిరావు పథకం ప్రకారం హత్య చేసి నేలబావిలో పడేసారని మృతుడి తల్లిదండ్రులు ఎలకల రమేష్ తులసి, సింహాచలంతో పాటు మామయ్య ఎం పైడితల్లి, బంధువులు, పలువురు గ్రామస్తులు చీపురుపల్లి పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి ఈ నెల 9న పుర్రేయవలస సమీపంలోని నేలబావి లో శవమై తేలిన ఎలకల రాము వెనుక జరిగిన హత్య కథనాన్ని కుటుంబ సభ్యులు వివరించారు. గత నాలుగు సంవత్సరాల నుంచి సన్యాసిరావు వద్ద జేసిబి ఆపరేటర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న పత్తికాయవలస గ్రామానికి చెందిన రాము యజమాని సన్యాసిరావు కుటుంబంతో సానిహిత్యంగా ఉండేవాడని వివరించారు. గత నాలుగు ఏళ్ళు గా సన్యాసిరావు వద్ద పనిచేస్తున్న తమ కుమారుడు ఈనెల 8న యధావిధిగా పనికి వెళ్ళాడని, రోజు సాయంత్రం ఇంటికి చేరుకునే తమ కుమారుడు రాకపోవడంతో యజమానిని అడిగామన్నారు. తాను కలక్షన్ నిమిత్తం బాతువ వెళ్లానని తాను పని ముగించుకొని ఇంటికి వచ్చేసాడు అంటూ రకరకాల కథనాలు రెండు రోజులు పాటు తమతోపాటే వెతుకులాట ప్రారంభించి నాటకం ఆడారని వారు ఆరోపించారు. వాస్తవంగా బుధవారం సన్యాసిరావు ఊర్లోనే ఉండి పథకం ప్రకారం హత్యకు రూపకల్పన చేశారని వారు అన్నారు. మరుసటి రోజున చీపురుపల్లి, వెంకటాపురం, లావేరు, రణస్థలం తదితర ప్రాంతాల్లో వెతికామని చెప్పారు. రాము పని చేస్తున్న ఇటుక బట్టీల సమీపంలో గల నేలబావివైపు తమను వెల్లనివ్వకుండా సన్యాసిరావు కట్టుకథలల్లి తమను పక్కతో పట్టించాడని ఈ సందర్భంగా బాధితులు వివరించారు. తన వద్ద నాలుగేళ్లుగా పనిచేస్తున్నప్పటికీ జీతాలు సక్రమంగా ఇచ్చేవాడు కాదని, జీతాల కోసం నిలదీస్తే కొట్టేవాడని తెలిపారు. అంతేకాకుండా ఇతర ప్రాంతాల్లో గల తమ బంధువులు వద్ద కూడా రాముని ఎప్పటికైనా తాను చంపి తీరుతానంటూ హెచ్చరికలు చేశారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు అన్న అనుమానంతోనే పథకం ప్రకారం రాముని చంపి నేలబావిలో పడేసారని మృతిని తల్లిదండ్రులు బోరున విలపించారు. కొడుకు కుటుంబ పోషణపై ఆధారపడి బ్రతుకుతున్న తమకు పెద్దదిక్కు కోల్పోయామంటూ బాధితులు బోరున విలపించారు. మృతుడు రాము మంచి ఈతగాడని అటువంటి వ్యక్తి ఎలా మరణిస్తాడు అంటూ వారు అనుమానం వ్యక్తం చేశారు. పథకం ప్రకారం జరిపిన హత్య పైన పోలీస్ ఉన్నతాధికారులు దర్యాప్తు జరిపి హత్యకు పాల్పడిన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలంటూ పోలీస్ అధికారులను కోరారు. పోలీస్ అధికారులు బాధితుల ఫిర్యాదు మేరకు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

# జిఎస్‌టిపై అవగాహన పెంచుకోవాలి : జాయింట్ కమిషనర్ నిర్మలాజ్యోతి




**విజయనగరం కార్పొరేషన్, అక్టోబరు 13: మేజర్ న్యూస్ :** తగ్గించిన జిఎస్‌టి శ్లాబులపై ప్రతీఒక్కరూ అవగాహన పెంచుకోవాలని వాణిజ్యపన్నులశాఖ జాయింట్ కమిషనర్ జి.నిర్మలా జ్యోతి కోరారు. అన్నివర్గాలకు మేలు చేసేలా జిఎస్‌టి శ్లాబులను నాలుగు నుంచి రెండుకు ప్రభుత్వం తగ్గించిందని, దీనివల్ల సామాన్యులకు అవసరమయ్యే వస్తు, సేవలు గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు. దీనిపై విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. దీనిలో భాగంగా సోమవారం మహారాజా డిగ్రీ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. జిల్లా కార్మికశాఖ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో సూపర్ జిఎస్‌టి–సూపర్‌సేవింగ్స్ మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని కోటవద్ద జిల్లాపరిషత్ సిఈఓ బివి సత్యనారాయణ జెండాఊపి ప్రారంభించారు. నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య,కార్మికశాఖ డిసిఎల్ ప్రసాదరావు మాట్లాడుతూ తగ్గించిన జిఎస్‌టిపై ప్రతీఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. దీనివల్ల వస్తుసేవల ధరలు తగ్గి, చాలావరకు ప్రజలకు ఆదా అవుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో సంగీత కళాశాల ప్రిన్సిపాల్ మండపాక నాగలక్ష్మి, ఏసిటిఓలు, కార్మికశాఖ అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ పై ఎగ్జిబిషన్

**– ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అదితి**



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 13: మేజర్ న్యూస్ :** విజయనగరం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్‌పై మంగళవారం ఉదయం 10 గంటలకు ఆనంద గజపతి ఆడిటోరియంలో రియల్ ఎస్టేట్ డెవలపర్స్ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. భవన నిర్మాణ సామాగ్రి కొనుగోలుపై ఏమేరకు ప్రయోజనం చేకూరుతుందో వంటి విషయాలు ఈ ఎగ్జిబిషన్ లో తెలియజేస్తామని తెలిపారు. భవన నిర్మాణ యజమానులు, దుకాణ యజమానులు, భవన నిర్మాణ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జిఎస్‌టి సూపర్ సేవింగ్స్‌పై అవగాహన



**చీపురుపల్లి అక్టోబర్ 13 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి కార్మిక శాఖ ఆధ్వర్యంలో జిఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై సోమవారం అవగాహన కల్పించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్లాట్ఫారం వర్కర్స్, వర్తక సంఘాలుతో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్మిక శాఖ అధికారి ఎన్.విజయశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీఓ ఇప్పలవలస సురేష్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.

## ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి

**– విజయనగరం ఇంచార్జ్ డిఎస్పీ ఆర్.గోవిందరావు**

**విజయనగరం క్రైమ్, అక్టోబరు 13, మేజర్ న్యూస్ :** విజయనగరం సబ్ డివిజనులో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా సెక్షన్ 30 పోలీసు చట్టాన్ని అక్టోబరు 13 నుండి నవంబరు 11 వరకు అమలు చేస్తున్నామని విజయనగరం ఇన్చార్జ్ డిఎస్పీ ఆర్.గోవిందరావు తెలిపారు. విజయనగరం సబ్ డివిజను పరిధిలో సెక్షను 30 పోలీసు చట్టం అమలులో ఉన్నందున పోలీసుశాఖ అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం నిషేదమన్నారు. పోలీసుశాఖ నుండి ముందస్తు అనుమతులు తీసుకోకుండా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టడం చట్టవిరుద్ధమన్నారు. చట్టాన్ని గౌరవించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందని, అందుకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ నడుచుకొని, శాంతియుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు, నిరసనలు తెలిపేందుకు ముందుగా విజయ నగరం డిఎస్పీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని, అనుమతులు పొందాలన్నారు. కావున, ప్రజలు శాంతియుతంగా వ్యవహరించాలని, ముందస్తు అనుమతులతోనే ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. నిబంధన లను ఉల్లంఘించి ఎవరైనా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు, నిరసన కార్యక్రమాలు చేపడితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని విజయనగరం ఇన్చార్జ్ డిఎస్పీ ఆర్.గోవిందరావు హెచ్చరించారు.

## వాడాడ చిన్నవాడాడ రోడ్డుకు శంకుస్థాపన



**బాడంగి, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** మండలంలోని వాడాడ నుండి చిన్న వాడాడ గ్రామం కు తారు రోడ్డుపనులకు శాసనసభ్యులు బేబీనాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు సోమవారం శంకుస్థాపన చేశారు. నాబార్డ్ నుండి సుమారుగా కోటి రూపాయలు నిధులు మంజూరైన ఈ ప్రాజెక్ట్ పనులు త్వరలో ప్రారంభమవనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.తాను ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గ్రామాన్ని ప్రధాన రహదారులతో అనుసంధానం చేసే దిశగా కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. కూటమి ప్రభుత్వం తోనే గ్రామాల్లో మౌలిక వసతులు రహదారులు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో బాడంగి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


## పోలీసు సంక్షేమ పాఠశాలలో ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి చర్యలు : ఎస్పీ



**విజయనగరం క్రైమ్ అక్టోబరు 13 మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఎఆర్ పోలీసు లైన్స్లో నడపబడుచున్న పోలీసు వెల్ఫేర్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఖాళీగా ఉపాధ్యాయ ఉద్యోగాల్ని భర్తీ చేయనున్నట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ తెలిపారు. ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు తమ విద్యార్హతలతో పాటు, ఖచ్చితంగా ఆంగ్ల సబ్జెక్టును భోదన చేయగలిగిన సామర్థ్యం ఉండాలన్నారు. ఉద్యోగ ఖాళీలు, విద్యా అర్హత వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నవి. 1. 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు సబ్జెక్టును భోదించేందుకు ఉపాధ్యాయ ఉద్యోగం – ఖాళీ – 1: 1 నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు ఆంగ్ల సబ్జెక్టును భోదించగలగాలి. డి.ఈడి. లేదా బి.ఈడి. విద్యార్హత కలిగి ఉండాలి. 2. 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు సబ్జెక్టును భోదించేందుకు ఉపాధ్యాయ ఉద్యోగం – ఖాళీ – 1 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఆంగ్ల సబ్జెక్టును భోదించగలిగి, బి.ఈడి. విద్యార్హత కలిగి ఉండాలి. పైన తెలిపిన ఉద్యోగాలను భర్తీ కొరకు ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబరు 16వ తేదిన ఉదయం 10 గంటలకు విజయనగరం కంటోన్మెంట్ పోలీసు క్వార్టర్సు సమీపంలో గల పోలీసు వెల్ఫేర్ ఇంగ్లీషు మీడియం పాఠశాల నందు నిర్వహించే ఇంటర్వ్యూ మరియు డెమో క్లాసులకు నేరుగా హాజరు కావచ్చునన్నారు. మరిన్ని వివరాల కొరకు మరియు సందేహాల నివృత్తి కోసం స్కూల్ ఆఫీసు నంబర్లు – 6305883484, 9441022875 లను లేదా రిజర్వు ఇన్స్పెక్టరు (అడ్మిన్) ఫోను నంబరు 9121109485 లేదా వెల్ఫేర్ ఆర్.ఎస్.ఐ. ఫోను నంబరు 9121109484 సంప్రదించ వచ్చునని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పంచాయతీల్లో ఆడిట్ అధికారుల కాసుల కక్కుర్తి

**– పలు పంచాయతీల్లో నిధులు దుర్వినియోగం – పంచాయతీ ఎన్నికలకు సిద్ధమవుతున్న ఎన్నికల కమిషన్ – సందట్లో సరేమియా అంటూ ఆడిటర్ల చేతి వాటర్ – తప్పనిసరిగా చెల్లించుకుంటున్న కార్యవర్గాలు – హడావిడిగా గ్రామపంచాయతీ కార్యాలయాలు**




(సీతానగరం అక్టోబర్ 13 మేజర్ న్యూస్) : దాదాపు అన్ని గ్రామ పంచాయతీలు కార్యవర్గాలు కొనసాగుతున్నాయి వీటి కాలం పరిమితి ఏప్రిల్ 2026తో ముగియనుంది. ఎన్నికల కమిషన్ పంచాయతీల ఎన్నికలకు ఏర్పాటు చేయాలని జనవరి 2026లో నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది ముఖ్యంగా మండలంలో పలు పంచాయతీల్లో నిధులు దుర్వినియోగమైందన్న ఆరోపణలు ఉన్నాయి వాటి కార్యవర్గాలతో పాటు అధికారులకు కూడా ఇప్పుడు ఎన్నికల ప్రకటనలతో చెమటలు పడుతున్నాయి వారు తాము చేసిన దుర్వినియోగం బయటపడకుండా ఆడిట్ అధికారులు అడిగినంత ఇస్తూ రికార్డులను పక్కాగా ఉన్నట్లు చూపించుకునేలా నాన్న తండాలు పడుతున్నారు ఇదే అవకాశం అనుకున్నట్టు ఆడిట్ అధికారులు కూడా కాసులు పుచ్చుకొని నిధులు వ్యయం సక్రమంగా జరిగిందని చూపిస్తున్నట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. మండలంలో గ్రామ పంచాయతీలకు కార్యవర్గాలు 2021న సంవత్సరంలో అంటే గత ప్రభుత్వ హయములో ఏర్పడ్డాయి ఐదు సంవత్సరాల కాల పరిమితి అనుసరించి 2026 లో ఇవి ముగిసిపోతున్నాయి దీంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ నడుము బిగించింది ఇటీవలే ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ. స్థానిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయాలని తీసుకోవలసిన చర్యలు గురించి షెడ్యూల్ ప్రకటించింది ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినట్లుగా గ్రామీణ ప్రాంతాలలో రాజకీయ వాతావరణ వేడెక్కింది వీటన్నిటిని మించి పంచాయతీల కార్యవర్గాలు అధికారుల గుండెల్లో గుబులు మొదలైంది ముఖ్యంగా నిధులు దుర్వినియోగం అయ్యాయన్న ఆరోపణలు ఉన్న పంచాయతీల కార్యవర్గాల సంగతి సరేసరి ఆయా పంచాయతీలకు అధికారులుగా ఉంటూ నిధులు దుర్వినియోగంలో తమ వంతు పాత్ర పోషించిన అధికారుల గుండెల్లో కూడా ఎన్నికల ప్రకటనతో జ్వరం ప్రారంభమైంది. దీంతో వారు పంచాయతీల కు సంబంధించి లెక్క పక్క ఆమోదం పొందిందుకు ఆడిట్ అధికారుల చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నారు తమ గ్రామ పంచాయతీల రికార్డులు పక్కాగా ఉన్నాయని నిధులు వ్యయం సక్రమంగా జరిగిందని సర్టిఫికెట్లు పొన్నెందుకు నిధులు వినియోగం జరిగిన గ్రామపంచాయతీల కార్యవర్గాలు. అధికారులు నానా తంతాళ్లు పడుతున్నారు దీనికే వారు ఆడిటర్లు అడిగినానంత సమర్పించుకునేందుకు కూడా వెనకాడడం లేదు అని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**సందట్లో సడే మియా అంటూ ఆడిట్లో చేతివాటం :** జిల్లా ఆడిట్ అధికారులు ఆధ్వర్యంలో విభాగం నడుస్తుంది ఆయన కింద సీనియర్ ఆడిటర్లతో పాటు అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్లు ఆడిట్ విధులు నిర్వహిస్తుంటారు వీరికి గ్రామపంచాయతీలు విభజించబడ్డాయి దీంతో సంబంధిత ఏఏఓలు గ్రామపంచాయతీల ఆడిట్ నిర్వహించడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం ఆడిట్ సమయంలో గ్రామపంచాయతీ అధికారులు కార్యవర్గలు అధికారులకు ఎంతో కొంత సమర్పించుకొని ఆడిట్ సర్టిఫికెట్ పండగ జరుగుతుంది ఈ మొత్తం 50 వేల రూపాయల నుండి లక్ష రూపాయలు వరకు ఉంటున్నట్లు సమాచారం. మేజర్ గ్రామపంచాయతీ అయితే మరికొంత ఎక్కువగా సమర్పించుకుని ఆడిట్ చేయించుకోవలసి వచ్చిందని తెలుస్తుంది. నిధుల దుర్వినియోగం జరిగిన పంచాయతీలు ఆడిట్లో అధికారులు అడిగినంత సమర్పించుకోవడం నిధులు దుర్వినియోగం జరగని గ్రామపంచాయతీలో పాలితే శాపంగా మారుతుంది. ఆడిట్ అధికారులు నిధులు దుర్వినియోగం జరిగిన గ్రామపంచాయతీల నుంచి వసూలు చేస్తున్న అధిక మొత్తం తరహాలో తమను కూడా చెల్లింపులకు డిమాండ్ చేస్తున్నట్లు వారు ఆపోతున్నారు ప్రభుత్వ నుంచి నిధులు నిధులయ్యే గగనంగా మారిన నైపద్యంలో ఆడిటర్లు ఎక్కువ మొత్తాన్ని డిమాండ్ చేయకున్నీ వారు తట్టుకోలేకపోతున్నారు ఆడిట్ చేయించకపోతే ప్రభుత్వం దృష్టిలో దోషిగా మిగిలే ప్రమాదం ఉంది అంతేకాకుండా చట్టపరమైన చర్యలకు కూడా ఆస్కార ఏర్పడుతుంది ఆర్థిక సంఘాల నిధులు సరైన సమయంలో విడుదలవుతున్న సమయంలో కొన్ని గ్రామపంచాయతీల అభివృద్ధి కేటాయించుకుంటే వారి సొంతానికి స్థానిక అధికారులతో దోచుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. అందుచేత ఆడిట్ అధికారులు ఎంత అలిగిన ఇవ్వడానికి కొంతమంది సర్పంచులు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. కొన్ని గ్రామపంచాయతీల నుంచి ఆడిటర్లు లక్షలలో డిమాండ్ చేస్తున్నారంటే ఆడిట్ విభాగం దాహం ఏ విధంగా ఉందో అర్థమవుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో పంచాయతీ కార్యవర్గాలు సంబంధించిన అధికారులు ఆడిట్ కోసం తొందరపడటం కూడా అధికారులకు కాసులు పంటలగా మారింది. ఇది ఇలా ఉండగా మండలంలో ఆ రెండు పంచాయతీల్లో నిధులు గోలుమర్ విషయంలో భారీగా ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ అధికార పార్టీ నాయకులు కలగజేసుకొని అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులు దుర్వినియోగ పాల్పడుతున్న వారికి సహకరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ పంచాయతీ రాజ్ అధికారులు. ఆడిట్ అధికారులు సహకారంతో నిధులు దుర్వినియోగం చేసే వారికి దేవుళ్ళ కనబడుతున్నారు అనడంలో అతిశక్తి కాదు.

## ఐటిడిఏ గ్రీవెన్స్‌కు 24 వినతులు



**సీతంపేట అక్టోబర్ 13మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం సీతంపేట ఐటిడిఏలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సీతంపేట ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి జి.చిన్నబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 24 మంది గిరిజన ప్రజలు హాజరై తమ వ్యక్తిగత సమస్యలపై వినతులు సమర్పించారు.పాతపట్నం మండలం రంకిని గ్రామానికి చెందిన సుశీల నాటు కోళ్ల షెడ్డు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. వీరఘట్టం మండలం మామిడిమానుగూడ గ్రామానికి చెందిన ఆరిక ప్రశాంతి శ్రీకాకుళం పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో సీట్ ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. భామిని మండలం జక్కరగూడ గ్రామానికి చెందిన సవర అడ్డాయి సతివాడ గ్రామం నుండి జక్కరగూడ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. బామిని మండలం నల్లరాయిగూడ గ్రామానికి చెందిన కేదారి ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూమికి పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. సీతంపేట మండలం సవర గొయిది గ్రామానికి చెందిన సవర గంగారావు అటెండర్ పోస్టుఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. రుక్మిణిగూడ గ్రామానికి చెందిన సవర రమేష్ కుట్టుమిషన్ మంజూరు చేయాలని వినతిపత్రంసమర్పించారు. జక్కరగూడ గ్రామానికి చెందిన సవర అడ్డయ్య చేప పిల్లలు పంపిణీ చేయాలని వినతిపత్రం సమర్పించారు. వీరఘట్టం మండలం గాదిలంక గ్రామానికి చెందిన జీవన్ కుమార్ గ్రామానికి వరదగోడ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. బిల్లగూడ గ్రామానికి చెందిన సరస్వతి పవర్ టిల్లర్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. గడిగుడ్డి గ్రామానికి చెందిన నిమ్మక అమావాస్య వేలిముద్రలు పడని కారణంగా ఆగిన వికలాంగ ఫించను ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. భామిని మండలం జూయిమానుగూడ గ్రామానికి చెందిన నరేష్ మినీ అంగన్వాడి సెంటర్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. రేగులగూడ గ్రామానికి చెందిన నరేష్ కిరాణా షాప్ అభివృద్ధి కొరకు లోన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఈఈ రమాదేవి, డిడి అన్నదొర, డిప్యూటీ డీఈవో రామ్మోహనరావు, పీహెచ్ఓ వెంకట గణేష్, ఉపాధి హామీ ఏపిడి శ్రీహరిరావు, పీఆర్ డీఈ, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు తహసీల్దార్‌పై దాడి అమానుషం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా కొత్తూరు తహసీల్దార్ బాలకృష్ణపై ఒక మహిళ దౌర్జన్యం చేయడం అమానుషమని ఎన్జీవో డివిజన్ గౌర అధ్యక్షులు లిల్లీ పుష్ప నాదం, డివిజన్ అధ్యక్షులు కార్యదర్శి రంగాచారి పైల ఈశ్వరరావు అన్నారు బాధ్యతగా పనిచేస్తున్న ఉద్యోగపై ప్రభుత్వ కార్యాలయంలోని దౌర్జన్యం దిగడం అన్యాయమన్నారు దాడి చేసిన మహిళతో పాటు దాడికి చేయించడానికి సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళ దాడి చేసి తప్పుడు ఆరోపణలు చేయడం కూడా సరికాదన్నారు ఉద్యోగులపై ఇలాంటి దాడులు చేస్తే ఊరుకునేది లేదని ఆందోళనకు సిద్ధపడతామన్నారు.

## రైతు మహాసభలను జయప్రదం కోసం పోస్టర్ విడుదల



**సీతానగరం, అక్టోబర్ 13 మేజర్ న్యూస్ :** మండలం, బూర్జ గ్రామంలో రైతు మహాసభలను జయప్రదం కోసం పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు రెడ్డి లక్షుం నాయుడు మాట్లాడుతూ దేశంలో ప్రజలందరికి ఇంత తిండి పెట్టే రైతు ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతు పరిస్థితి అమ్మబోతే అడివి కొనబోతే కురివిలా తయారయిందని, గిట్టుబాటు ధర లేక, ప్రభుత్వ సహాయము లేక అనేక ఇబ్బందులు గురవుతున్నారని, రాష్ట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరను ప్రకటించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, రైతులకు నష్టం కలిగించే మూడు నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి మద్దతు పలుకుతున్నాయని, ఓట్ల కోసం వేదికలపై రైతే రాజు అని కల్లబొల్లి మాటలు చెబుతున్నాయని, ఢిల్లీ నడిబొడ్డున దేశ రైతాంగ సంవత్సరం పాటు ఉద్యమం చేస్తే రైతులపై నిరంకుశంగా వ్యవహరించిన కేంద్ర ప్రభుత్వం తీరు, అలాగే తాజాగా రైతుకు యూరియా,ఎరువులు సక్రంగా అందుబాటులో లేకుండా ఇబ్బందులు పెట్టిందని, బ్యాంకుల నుండి రుణాలు లేక ప్రైవేట్ వ్యాపారస్తులు వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేసి రైతులు దివాలా తీస్తున్నారని, ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను మెడలు వంచాలంటే రైతాంగం యావత్తు రైతు సమస్యల పరిష్కారంకోసం ఐక్యంగా ఉద్యమించి పోరాడాలని, పాలకొండలో జరుగుతున్న రైతు సంఘం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రెడ్డి వేణు, జి.వెంకటరమణ, రైతులు గుణుపూరు సింహాచలం, బంకురు శివున్నాయుడు, రామినాయుడు, శ్రీను సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి

### జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్షలు



**పార్వతీపురం, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** మన్యంలో జరుగుతున్న గిరిజన విద్యార్థుల మరణాలు నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలని, గిరిజన విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని పలువురు విద్యార్థి, గిరిజన, ప్రజా సంఘాల నాయకులు, పలు పార్టీల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గిరిజన విద్యార్థుల ప్రాణాలకు ఎటువంటి విలువ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో మృతి చెందిన కురుపాం గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు అంజలి,కల్పన తల్లిదండ్రులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే అంజలి తల్లి కి ఉద్యోగం ఇవ్వాలని కోరారు.గిరిజన సంక్షేమ శాఖ విద్యా సంస్థల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. సురక్షితమైన తాగునీరు, పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహాల్లో ఏఎన్ఎమ్‌లను నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాలక రంజిత్ కుమార్ (గిరిజన సంక్షేమ సంఘం) బి.రవి కుమార్ (ఏఐఎస్ఎఫ్) కే.సోమేష్ (పీడీఎస్ఓ) పి.సంగం(లిబరేషన్ పార్టీ) ఆర్‌విఎస్ కుమార్ (సీపీఐ పార్టీ) వి.దాళి నాయుడు (కాంగ్రెస్ పార్టీ)టీ.జీవా(రెడ్ స్టార్ పార్టీ) నాయకులు గణేష్, గౌరీ శంకర్ రావు, సూరయ్య, గౌరీ, రంజని, రజినీ, గౌరమ్మ, రామయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జిఎస్‌టిపై అందరికి అవగాహన అవసరం

### – అన్నివర్గాలకు ప్రయోజనకరం సూపర్ జిఎస్‌టి 2.0 – సహాయ కార్మిక కమిషనర్ పి.సువర్ణ







**పార్వతీపురం, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** సూపర్ జిఎస్‌టిపై అందరికి అవగాహన అవసరం, అన్నివర్గాలకు ప్రయోజనకరం సూపర్ జిఎస్‌టి 2.0 అని కార్మిక శాఖ సహాయ కార్మిక కమిషనర్, పి.సువర్ణ అన్నారు.కార్మిక శాఖ, పార్వతీపురం మన్యం జిల్లా ఆధ్వర్యంలో జి.ఎస్.టి 2.0 పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అక్టోబర్ 13వ తేదీ సోమవారం కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్.టి.సి కాంప్లెక్స్ వరకు గిగ్ (తాత్కాలిక పనివారు) ప్లాట్ఫాం వర్కర్లతో బైక్ ర్యాలీ నిర్వహించబడింది. జిల్లాలో ఇతర మండలాల్లో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.సహాయ కార్మిక కమిషనర్ మాట్లాడుతూ వినియోగదారులకు ప్రయోజనం కల్గించే విధంగా జిఎస్‌టిని నాలుగు శ్లాబుల నుంచి రెండే శ్లాబులకు పరిమితం చేయడం జరిగిందన్నారు. సామాన్యులు ఉపయోగించే 99 శాతం వస్తువులను 5 శాతం శ్లాబు పరిధిలోకి చేర్చారని, ఎలక్ట్రానిక్ పరికరాలు, వాహనాలను 18 శాతం పరిధిలోకి తెచ్చారని, ఆరోగ్యభీమాపై పన్నును పూర్తిగా తొలగించారని తెలిపారు. దీనివల్ల సామాన్య ప్రజలకు అవసరమైన ముఖ్యమైన వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని వివరించారు. ఈ ప్రయోజనాలను ప్రజలకు వివరించేందుకు సూపర్ జిఎస్‌టి–సూపర్ సేవింగ్స్ పేరుతో నెలరోజులపాటు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అందులో భాగంగా ఈరోజు జిల్లాలో ఈ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిదన్నారు. జిఎస్టి తగ్గింపు వల్ల సామాన్యులపై భారాలు తగ్గుతాయని, ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు రావడం ద్వారా, ఉపాధి అవకాశాలు పెరిగేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ సహాయ డైరెక్టర్ పి. సీతారాము, ఇన్ ఛార్జ్ మున్సిపల్ కమిషనర్, జి.శ్రీనివాస రాజు పార్వతీపురంలో పలువురు వ్యాపారాలు, ప్రజలు ఉన్నారు.

## ఇప్పలవలస, లక్ష్మీపురం గ్రామాల్లో గ్రామసభలు



**సీతానగరం అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :** మండలంలోని ఇప్పలవలస లక్ష్మీపురం గ్రామాలలో ఉపాధి హామ పథకం 2024 25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులకు సామాజిక బృందం తనిఖీలు నిర్వహించి గ్రామసభలో ఆ గ్రామాలలో సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఇప్పలవలస మాజీ సర్పంచ్ వి.సూర్యనారాయణ ఎంపీటీసీ సంతోష్ కుమార్ పెద్దల సమక్షంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ బృందానికి 209 మంది జాబు కార్డు లబ్ధిదారులు వారానికి వంద రూపాయలు చొప్పున టెక్నికల్ అసిస్టెంట్ రమేష్ కు అందజేసినట్లు 1,90,000 అందజేసినట్లు వారి ఫిర్యాదులు పేర్కొన్నారు ఉపాధి హామీ మెటులు ద్వారా డబ్బులు వసూలు చేసి ఇవ్వడం జరిగిందని ఫిర్యాదులు తెలిపారు ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్రావుకు తెలిసినప్పటికీ నేరుగా టెక్నికల్ అసిస్టెంట్ కె డబ్బులు ఇచ్చినట్లు గ్రామ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పి రామచంద్ర రావు. డిఆర్పి ఎం.నరేష్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

### హిందీ ప్రచారసభ హైదరాబాద్ కన్వీనర్‌గా

# చోంగా శివానంద్ నియామకం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** హిందీ ప్రచార సభ హైదరాబాద్ కన్వీనర్ గా చొంగ శివానంద్ నియమితులైయ్యారు. హిందీ ప్రచారసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడే హిందీ కోర్సులైన నాగరిబోద్, ప్రవేశ్, ప్రథమా, మధ్యమా, ఉత్తమ, విశారద్, భూషణ్, విద్వాన్ పరీక్షలలో విద్యార్థులను సమ్మిళితం చేసి హిందీ శిక్షక్ ప్రశిక్షణ్ కళాశాలను నిర్వహిస్తూ హిందీ భాషను విస్తృతంగా ప్రచారం చేయడమే కాకుండ హిందీ భాషాభివృద్ధినకు విశేష కృషి చేస్తున్నందుకు చోంగా శివానంద్‌ను హిందీ ప్రచారసభ హైదరాబాద్ కన్వీనర్గా నియమించడం జరిగినది. ఈమేరకు హిందీ ప్రచారసభ హైదరాబాద్ ప్రధాన కార్యాలయం నాంపల్లి హైదరాబాద్లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో హిందీ ప్రచారసభ హైదరాబాద్ అధ్యక్షుడు ప్రొ.ఎం చంద్రదేవ్, జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి నియామక పత్రం అందించి ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా చోంగా శివానంద్ మాట్లాడుచూ తనపై నమ్మకం వుంచి కన్వీనర్ నియమించి నందుకు హిందీ ప్రచారసభ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియ జేశారు. ఈ నియమాకంతో హిందీ భాషాభివృద్ధినకు మరింత ఉత్సాహంతో పనిచేస్తానని తెలిపారు. చోంగా శివానంద్ నియామకంపై ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారసభ హైదరాబాద్ అధ్యక్షుడు చోంగా లక్ష్మనాయుడు, హిందీ ప్రచారసభ హైదరాబాద్ పరీక్ష మంత్రి ప్రొ? సురేష్ పురీ, కోశాధికారి గిరిధర్ రావు, సాహిత్య మంత్రి ఆర్. బిచ్చయ్య, హిందీ ప్రచారసభ ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారసభ కన్వీనర్ కోనే శ్రీధర్, హిందీ భాషాభిమానులు హిందీ ఉపాధ్యాయ, అధ్యాపకులు శుభాకాంక్షలు చెప్పి హర్షం వ్యక్తం చేశారు.

### మన్యం జిల్లాతూర్పు కాపు సంక్షేమ సంఘం

# జిల్లా అధ్యక్షుడిగా చౌదరి నాయుడు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పాలకొండకు చెందిన కనపాక చౌదరి నాయుడును నియమించారు.ఆల్ ఇండియా తూర్పు కాపు సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు చంద్రమోహన్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన సమావేశంలో మన్యం జిల్లా అధ్యక్షుడిగా చౌదరి నాయుడిని నియమించారు విజయవాడ వేధికగా అఖిల భారత తూర్పుకాపు సంక్షేమ సంఘం, ఆంధ్ర ప్రదేశ్ తూర్పు కాపు సంక్షేమ సంఘం మరియు తూర్పుకాపు జాయింట్ ఏక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరికీ తూర్పుకాపు బిడ్డగా జన్మించినందుకు గర్విస్తూ ఈ జాతి ఉద్ధరణ కోసం మీ నిబద్ధత అని అన్నారు. సమావేశానికి అనేక ప్రాంతాల నుంచి అనేక రాష్ట్రాల నుంచి ఎటువంటి ప్రయోజనం ఆశించకుండా కేవలం జాతి ఉద్ధరణ కోసం విచ్చేసిన ప్రతి ఒక్క తూర్పుకాపు బిడ్డని చూసి నా మనసు గర్వంతో ఉప్పొంగింది. ఉత్తరాంధ్ర మినహా మిగతా జిల్లాలలో ఒబిసి సాధన కోసం, జాతి సంక్షేమ నిధి కోసం, సంఘాన్ని చిట్ట చివరి తూర్పుకాపు బిడ్డకు చేరేవిదంగా సలహాలను అందించారు వారి విలువైన సలహాలను పరిగణలోనికి తీసుకోవలసిందిగా అధ్యక్షుల వారిని కోరుకుంటు వారందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. సమావేశంలో తృర్పుకాపు జాతి మహిళా మణులు కూడా పాల్గొనడం చాలా గర్వించదగ్గ విషయం. భవిష్యత్తులో మరింత మహిళా శక్తి జాతికి అండగా నిలవాలని ఆశిస్తున్నాను. జాతి అభివృద్ధి కోసం ఈ రోజు వేసిన కమిటీలలో స్థానం సంపాదించిన సభ్యులందరికీ పేరుపేరునా ప్రత్యేక అభినందనలు , శుభాకాంక్షలు తెలియజేస్తున్నాన జరిగినందుకు సంతోషిస్తూ జాతి కోసం అహర్నిసలు శ్రమిస్తున్న వ్యక్తి, కాళ్లకు చక్రాలు కట్టుకొని ప్రతి గ్రామానికి తిరుగి జాతిని ఒక దగ్గర చేర్చి ఈ రోజు ఈ ఐక్యతాభావాన్ని, జాతి యొక్క స్ఫూర్తిని ప్రతిఒక్కరిలోనూ రగిలించిన తూర్పుకాపుల ఆరాధ్యదైవం అని తెలిపారు.

# పాలకొండలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించబడింది. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కమిటీని ఎన్నిక చేయగా, రాష్ట్ర స్థాయిలో బీసీల సమస్యలపై చర్చలు జరిగింది. అధ్యక్షులు గూడూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, బీసీలు ఎన్నో సమస్యలతో ఇబ్బందిపడుతున్నాయని, తోటపల్లి ఆధునీకరణ పనులు త్వరగా చేపట్టాలని, విద్యా-ఉద్యోగాల్లో బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, 50 ఏళ్లుగా వాయిదా పెన్షన్ హామీలను నెరవేర్చాలని, కేంద్ర ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ బీసీలను ఓబీసీగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ యువత, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కమిటీ: అధ్యక్షులు: గురుబిల్లి చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి. కనపాక. ధనుంజయరావు పాలకొండ నియోజకవర్గ అధ్యక్షుడు గురుబిల్లి. దిలీప్ కుమార్ ప్రధాన కార్యదర్శి శాసపు తిరుపతి రావుఈ సమావేశం బీసీ సంక్షేమ కార్యక్రమాలకు దోహదపడుతుందని తెలిపారు.

### కల్తీ మద్యం సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న

# కూటమి ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలి

### - ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ - పాలకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** వైయస్సార్ సీపీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమలాగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో కూడా తయారుచేసి ప్రజల ప్రాణాలని హరిస్తున్నటువంటి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ శాసనమండలి సభ్యులు, రాష్ట్ర వైయస్సార్ సీపీ కార్యదర్శి (పార్లమెంట్) పాలవలస విక్రాంత్ బాబు మరియు పాలకొండ నియోజకవర్గ గౌరవ మాజీ శాసనసభ్యులు, పాలకొండ నియోజకవర్గ వైయస్సార్ సీపీ పార్టీ ఇంచార్జ్ విశ్వాసరాయి కళావతి ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, పాలకొండలోని వడమలో ఉన్న ఎక్సైజ్ శాఖ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి 'నకిలీ మద్యం' పై నిరసన కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ విక్రాంత్ మరియు పాలకొండ మాజీ ఎమ్మెల్యే కళావతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏలుతున్న కూటమి ప్రభుత్వ పెద్దలు, రాష్ట్రాన్ని మద్యం మత్తులో ముంచేశారన్నారు. ఎక్కడిక్కడ నకిలీ ఫ్యాక్టరీలు పెట్టి, కల్తీ మందు తయారుచేసి, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, వారికి అమ్మి అర్ధంగా కోట్ల రూపాయల సంపాదించుకున్న ఒక దారుణమైన మాఫియా కథ ఇటీవలే బటయప్పడిందన్నారు. అందుకనే ఈ మధ్యకాలంలో రూ.99ల లిక్కర్‌ను, చీఫ్ లిక్కర్‌ను ఉద్దేశ పూర్వకంగా ప్రభుత్వం నియంత్రించిందన్నారు. ఉద్దేశ పూర్వకంగా ఆర్డర్లు నియంత్రిస్తున్నారన్నారు. దీనికి కారణంగా.. వీటిస్థానంలో నకిలీ మద్యాన్ని ప్రవేశపెట్టడానికి వీలుగా వారి మాఫియా సదుపాయం, సౌలభ్యం కల్పించడమే అన్నారు. దీనిపై కూడా సమగ్ర వివరాలతో మరోసారి ప్రజలముందుకు వస్తామన్నారు.గతంలో ప్రభుత్వ ఆధీనంలో దుకాణాలు ఉండేవి. ప్రైవేటు తయారీ దగ్గరంచి కింద సప్లై వరకూ ప్రతిచోటా చెక్ ఉండేది. కల్తీ మద్యాన్ని మధ్యలో చొప్పించడం అసంభవమన్నారు. ఇవాళ ప్రతి నాలుగైదు బాటిళ్లలో కూడా ఒక కల్తీ మద్యం బాటిల్ ఉంటోందన్నారు.అందుకే ప్రజలందరికీ విజ్ఞప్తిచేస్తున్నాని, మద్యాన్ని తాగే అలవాటు ఉన్నవారు కాస్త జాగ్రత్తగా చూసుకోండన్నారు. అటు ఇటూ అయితే ప్రాణాలు పోయే ప్రమాదం ఉందన్నారు. లివర్లు, కిడ్నీలు, ఇట్టే పాడైపోతాయని. తస్మాత్ జాగ్రత్త అని అన్నారు.పైగా ఈ నకిలీ మద్యం కేసు నిందితులపై గతంలో కూడా నేరాలు ఉన్నాయన్నారు. మీకు అత్యంత సన్నిహితుడైన కట్టా సరేంద్ర నాయుడు ఒక డబుల్ మర్డర్ కేసులో జీవిత శిక్షపడిందన్నారు. చివరకు 2016-17 మధ్య ఇదే చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టి మరీ విడుదల చేసిందన్నారు. అలాంటి వ్యక్తులను కల్తీ లిక్కర్ దందాకు చంద్రబాబు, కూటమి పార్టీల నాయకులు వాడుకుంటున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెలమల మన్మధ రావు, కనపక సూర్య ప్రకాశ రావు, దుప్పాడ పాపినాయుడు, తుమ్మగుంట శంకర రావు, పాలకొండ నియోజకవర్గంకు చెందిన నాలుగు మండలాల వైయస్సార్ సీపీ పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, చైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తాటిపూడి కలను సాకారం చేసిన మహనీయుడు బుచ్చి అప్పారావు

### గొర్రిపాటి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి కొండపల్లి



**విజయనగరం, మేజర్ న్యూస్ :** తాటిపూడి రిజర్వాయర్ నిర్మాణంలో ప్రధాన పాత్ర వహించి, ఈ ప్రాంత ప్రజల ఏళ్లనాటి కలను సాకారం చేసిన మహనీయుడు గొర్రిపాటి బుచ్చి అప్పారావు అని, రాష్ట్ర చిన్న సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమలు, పేదరిక నిర్మూలన, ఎన్‌ఆర్‌ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కొనియాడారు. రిజర్వాయర్ సమీపంలో ఏర్పాటుచేసిన బుచ్చి అప్పారావు విగ్రహాన్ని మంత్రి శ్రీనివాస్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ తాటిపూడి రిజర్వాయర్ వల్ల ఈ ప్రాంత ప్రజలకు త్రాగు, సాగు నీరు అందుతుందని, ఈ ఘనత బుచ్చి అప్పారావు వల్లె సాధ్యమైందని పేర్కొన్నారు. రైతులను భూములు కోల్పోతున్న వారిని, అధికారులను, ప్రభుత్వాన్ని ఒప్పించి రిజర్వాయర్ని కట్టడం అంటే సామాన్యమైన విషయం కాదని, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన బుచ్చి అప్పారావు వల్లనే అది సాధ్యమైందని అన్నారు. ఆయన ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా, దేశ స్వాతంత్ర పోరాటంలో తనదైన పాత్ర పోషించారని మంత్రి కొనియాడారు.జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా తాను నమ్మిన సిద్ధాంతంకోసం అలుపెరగని పోరాటం చేసిన గొర్రెపాటి బుచ్చి అప్పారావు జీవితం ప్రస్తుత సమాజానికి దిక్సూచిగా చెప్పవచ్చని, రైతాంగ సమస్యలపై ఆయన చేసిన పోరాటంలో భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి దాయకమని చెప్పారు. తాను పుట్టిన కుటుంబ నేపథ్యాన్ని మర్చిపోకుండా అవకాశం వచ్చిన ప్రతిసారి ఆరుగాలం కష్టించి పనిచేసే రైతాంగం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన ఆయన స్ఫూర్తి ఉత్తరాంధ్ర చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందనటంలో అతిశయోక్తి లేదని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని రాష్ట్ర ప్రభుత్వ పక్షాన హామీ ఇస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పి వి యన్ మాధవ్ , మాజీ మంత్రి,జి మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి,యస్ కోట ఎంఎల్‌ఏ కోళ్ళ లలిత కుమారి, బొబ్బిలి ఎంఎల్‌ఏ ఆర్ వి యస్ కె కె రంగారావు (బాబినాయన) యంయల్‌సి గాదె శ్రీనివాసులు నాయుడు, తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ పాలవలస యశస్వి, మాజీ యంపీపీ కొండపల్లి కొండలరావు, తాటిపూడి రిజర్వాయర్ ఆయకట్టు సంఘం అధ్యక్షులు కె.జగన్నాధరావు పాల్గొన్నారు.

# చింతలపూడికి రేషన్ డిపోను మంజూరు చేయాలి

**- సచివాలయం ఎదుట గిరిజనులు ధర్నా**



**దేవరాపల్లి, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** మండలంలోని చింతలపూడి పంచాయతీకి రేషన్ డిపోను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం చింతలపూడి సచివాలయం ఎదుట గిరిజనులు ధర్నా నిర్వహించారు. గిరిజనులకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.టి దోర నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతలపూడి పంచాయతీలో సమ్మెద, వీరభద్రపేట, బల్లిపురం, నేరెళ్ళపూడి, బోడిగరువు, మదనగరువు కోక్కిలబంధ, జారురాయి, కొత్తవలస, కోత్తూరు, కోరాడ, చింతలపూడి, వంతి వానిపాలెం గ్రామాలు ఉన్నాయని ఈ గ్రామాల్లో గిరిజన ప్రజలు అంతా తామరబ్బ పంచాయతీ ముకుందపురం గ్రామం వెళ్లి రేషన్ తెచ్చుకోవలసి వస్తుందని తెలిపారు. చింతలపూడి, తామారబ్బ పంచాయితీలకు గత అనేక సంవత్సరాలు నుంచి రేషన్ కార్డులు ప్రాతిపదికన ప్రభుత్వం రెండు పంచాయి తీలకు కలిపి ఒకే రేషన్ డిపో మంజూరు చేసి ప్రజా పంపిణీ ద్వారా వచ్చే రేషన్ సరుకులను ముకుందపురం గ్రామంలో రేషన్ డిపో పెట్టి సరుకులు సరఫరా చేయటం జరుగుతుందని అన్నారు. దీని వల్ల చింతలపూడి పంచాయితీలో ఉన్న దాదాపుగా 12 గిరిజన గ్రామాలకు చెందిన వందలాది మంది గిరిజన ప్రజలు ఒక రోజు పూర్తిగా కూలి పని మానుకోని రేషన్ తెచ్చు కోవాడానికి వెళ్తు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చింతలపూడి పంచాయతీకి సుమారుగా 385 రేషన్ కార్డులు ఉన్నాయని చివర గ్రామాలైన బోడిగరువు, నేరేళ్ల పూడి, వంతివానిపాలెం, మదనగరువు, కోక్కిలబంధ గ్రామాలకు రేషన్ డిపోకు సుమారు 12 కిలోమీటర్లు దూరం ఉంటుందని, దీని వల్ల చింతలపూడి పంచాయతీలో గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ పంచాయితీకి అదనంగా రేషన్ డిపోను మంజూరు చేయాలని కోరారు. రెండు పంచాయితీలకు కలిపి ముకుందపురం గ్రామంలోనే ఒకే దగ్గర రేషన్ సరుకులు ఇస్తున్నారని దీని వలన చింతలపూడి పంచాయతీ ప్రజలు ముకుందపురం రేషన్ డిపోకు సుమారు 12 కిలోమీటర్లు దూరం వచ్చి రేషన్ తెచ్చుకుంటున్నారని దీని వలన వృద్ధులు, వాహన సౌకర్యం లేని వారు కాలి నడకన వెళ్లి రేషన్ తెచ్చు కోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. గతంలో ప్రత్యేక డిపోకు రేషన్ కార్డులు సరిపోవడం లేదని, కొంతకాలం రోడ్డు సౌకర్యం లేదని, కొంతకాలం సిగ్నిల్ సమస్య ఉందని, మరి కోంత కాలం రెండు పంచాయతీలకు కలిపి ఒకే రేషన్ డిపోను నడిపేవారని అన్నారు. ప్రస్తుతం ఈ సమస్య లేదని రోడ్డు సౌకర్యం, సిగ్నల్ సౌకర్యం డిపోను వేరు చేయడానికి కావలిసిన రేషన్ కార్డులు ఉన్నాయని కాబట్టి చింతలపూడిలోనే ప్రత్యేక రేషన్ డిపోను ఏర్పాటు చేయ వచ్చునని ప్రభుత్వ వెంటనే రేషన డిపోను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీలో ఉన్న గిరిజన ప్రజలందరికీ ప్రజా పంపిణీ ద్వారా వచ్చే రేషన్ సరుకులను అందుబాటులో ఉంచి సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకోని డిపోను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యం. ఎర్రునాయుడు, జె. ఈశ్వరరావు, దేముడు, దాయిరి శ్రీను, మజ్జి శోభన్, జయరాం, రాముతోపాటు ఆధికసంఖ్యలో మహిళలు, గిరిజనులు పాల్గొన్నారు.

# సామాన్యుడు వజ్రాయుధం సమాచార హక్కు చట్టం

**- ఆర్.టి.ఐపై అధికారులతో పాటు, ప్రజలకు ప్రభుత్వాలు అవగాహన కల్పించాలి**

**- వ్యక్తిగత ప్రయోజనాలకు చట్టాన్ని దుర్వినియోగం చేయొద్దు**

**- ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కె.వి రమణ**



**దేవరాపల్లి, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** సమాచార హక్కు చట్టం వచ్చి 12 అక్టోబర్ 2025తో 20 సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఈ చట్టంపై అధికారులతో పాటు ప్రజలకు కూడా ప్రభుత్వాలు సరైన అవగాహన కల్పించకపోవడం దురదృష్టకరమని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి రమణ అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని అందించాలనే లక్ష్యంతో 2005లో అప్పటి కేంద్ర ప్రభుత్వం (యుపిఏ) ఈ చట్టాన్ని అమలులోకి తీసుకు వచ్చిందని, ఈ చట్టం వచ్చి 20 సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలకు అవగాహన లేకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ఒక ఉదాహరణగా చెప్పవచ్చుని అన్నారు. విద్యార్థి దశనుంచే చట్టాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని, ప్రతి పౌరుడు ఈ చట్టాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ప్రభుత్వానికి సంబంధించి సమాచారం కోరితే అది అందించాల్సినటువంటి బాధ్యత అధికారులదేనని, సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేయడం వలన ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని, త్వరలో జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని కె.వి.రమణ తెలిపారు.

# కార్మికులను తీసుకు వెళ్తున్న గూడ్స్ వెహికల్స్ పై దాడులు

**- పాల్గొన్న ఆర్టీవో పోలీస్ అధికారులు**



**పరవాడ , అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉటగెడ్డ, ఎన్టిపిసి ప్రాంతం వద్ద మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ గోపాలకృష్ణ తో కలిసి ఉమ్మడిగా సీఐ మల్లికార్జున రావు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మ్యాన్‌పవర్ కాంట్రాక్టర్ల ద్వారా ఎన్టిపిసి చుట్టు పక్కల కంపెనీలకు కార్మికులను అనధికారికంగా గూడ్స్ వెహికల్స్‌లో తీసుకువెళ్తున్న మూడు వాహనాలును గుర్తించారు. ఈ వాహనాలను మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ స్వాధీనం చేసుకొని, సంబంధిత డ్రైవర్లపై మొత్తం రూ. 18,000/- (పద్దెనిమిది వేల రూపాయలు) అపరాధ రుసుము విధించారు. వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు . గూడ్స్ వెహికల్స్‌లో కార్మికులను తరలించడం అత్యంత ప్రమాదకరమైనదిగా ఉండటంతో, సంబంధిత కంపెనీ యాజమాన్యాలు తమ మ్యాన్‌పవర్ కాంట్రాక్టర్లకు కఠినంగా ఆదేశాలు జారీ చేసి, తప్పనిసరిగా పాసింజర్ వాహనాలు (మ్యాక్సీ క్యాబ్‌లు, పాసింజర్ ఆటోలు మొదలైనవి) మాత్రమే వినియోగించాలనీ సూచించారు. ఈ తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగించబడుతూ కార్మికుల రవాణాలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసు కోవడం జరుగుతుందని తెలిపారు.

# కార్యాలయం సిబ్బందిపై ఊడి పడిన స్లాబ్ పెచ్చులు

**- తప్పిన ప్రమాదం**



**రావికమతం, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తకోట మేజర్ పంచాయతీ కార్యాలయం సిబ్బందిపై సోమవారం స్లాబ్ పెచ్చులు ఊడిపడ్డాయి. అదృష్టవశాత్తు సిబ్బంది ఎటువంటి గాయాలుకు గురి కాలేదు. ఈ భవనంలో గ్రామపంచాయతీ కార్యాలయం తో పాటు కొత్తకోట ఒకటి నుంచి మూడు వరకు సచివాలయాలు కొనసాగుతున్నాయి. 40 ఏళ్ల క్రితం కట్టిన ఈ భవనం ఐదేళ్ల క్రితమే శిథిలావస్థకు చేరుకుంది. ప్రత్యామ్నాయ భవనం లేక సిబ్బంది ఈ భవనంలోనే విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కురిసిన వర్షానికి స్లాబ్ పెచ్చులు ఊడిపడ్డాయి. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న సచివాలయ భవన నిర్మాణాలను పూర్తి చేసి కార్యాలయాన్ని మార్పు చేయాలని సిబ్బంది కోరుతున్నారు.

# ఇకపై తహసీల్దార్ కార్యాలయం లోనే పి జి ఆర్ ఎస్



**రావికమతం, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** ఇకపై ప్రతి సోమవారం తాసిల్దార్ కార్యాలయంలోనే ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నామని తాసిల్దార్ అంబేద్కర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యాలయంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సోమవారము అందుబాటులో ఉంటారన్నారని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ మాదిరిగానే ఇక్కడ కూడ ప్రజా సమస్యల పరిష్కారం వేదిక చేపడతామన్నారు. దీనిలో ఇచ్చిన ప్రతి ఫిర్యాదుకు రసీదు కూడా ఇస్తామని తెలిపారు. ఈ సౌకర్యాన్ని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# పి.జి.ఆర్.ఎస్. పెండింగు అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**: జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబరు 13, మేజర్‌న్యూస్:** పి.జి.ఆర్.ఎస్. అర్జీలపై నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోవాలని, పెండింగు అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో జిల్లా విజయ కృష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ఎస్డీసీ రమామణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. డివిజను, మండల స్థాయిలో నిర్వహించే పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేయాలని, వచ్చిన ప్రతి అర్జీని ఆన్లైన్ చేసి, రశీదు అందించాలని తెలిపారు. అదికారులు అర్జీకి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలని, అర్జీదారునితో స్వయంగా మాట్లాడాలన్నారు. అర్జీలు పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలని, అర్జీలకు పరిష్కారం చూపడమేకాకుండా, పరిష్కారం కాని ధరఖాస్తులకు వివరంగా సమాధానం తెలియజేయుట ద్వారా ఐ.వి.ఆర్.ఎస్. లో ప్రజాభిప్రాయం సంతృప్తికరంగా వచ్చే విధంగా పనిచేయాలని తెలిపారు.

# చోడవరంలో 275 కిలోల గంజాయి స్వాధీనం

**– ముగ్గురు నిందితులు అరెస్టు**

**: ఎస్పీ తుహిన్ సిన్హా**



**చోడవరం, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** జిల్లాలోని చోడవరం మండలంలో భారీగా రూ.13 లక్షల 75 వేలు విలువ గల 275 కిలోల గంజాయి పట్టుబడిన ఘటనపై చోడవరం పోలీసులు, అనకాపల్లి సబ్–డివిజన్ డీఎస్పీ శ్రావణి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఏ1 వంతల దేవదాస్ తండ్రి బలరాం అలియాస్ శివ, తర్లగూడ గ్రామం, వనగుమ్మ పంచాయతీ, ముంచంగిపుట్టు మండలం, అల్లూరి జిల్లా అను వ్యక్తి ఒడిశా రాష్ట్రంలోని చిత్రకొండ ప్రాంతం నుండి గంజాయి సమకూర్చాడన్నారు. ఏ2 చంద్రభాన్ బిష్ణోయ్, జోధ్‌పూర్, రాజస్థాన్ కు పంపించేందుకు ప్రణాళిక సిద్ధం చేశాడని, ఈ క్రమంలో అతడు ఏ4 బిసోయి మోహన్ బాబు తండ్రి సహదేవ్ (28), ఏ5 బిస్సాయి విజయ్ కుమార్ తండ్రి బిస్సాయి లైకోన్ (23), ఏ6 వంతల వెంకటరావు అలియాస్ బుద్దు అలియాస్ వెంకీ తండ్రి వంతల మల్లేశ్వరరావు (21) లను పైలట్లుగా ఉపయోగించుకున్నాడన్నారు. వంతల దేవదాస్ 275 కిలోల గంజాయిని టాటా కర్వ్ వాహనంలో 8 బాగ్‌లలో ప్యాక్ చేసి, ముంచంగిపుట్టు - పాడేరు - 12వ మైలు రాయి - కోణం మార్గం ద్వారా చోడవరం వైపు తరలిస్తుండగా ఆదివారం సాయంత్రం సుమారు 4.00 గంటల సమయంలో చోడవరం పోలీసులు పట్టుకున్నారన్నారు. దీని నేపథ్యంలో చోడవరం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు పంపించారు. ఈ సందర్భంగా




జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, మాట్లాడుతూ "గంజాయి ఇతర డ్రగ్స్ కు సంబంధించిన నేరాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారు. యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. డ్రగ్స్ సరఫరా లేదా వాడకానికి సంబంధించిన ఏ సమాచారం తెలిసినా ప్రజలు పోలీసులకు తెలియజేయాలి" అని విజ్ఞప్తి చేశారు. ఈ ఆపరేషన్‌ను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మార్గదర్శకత్వంలో, సబ్ డివిజన్ డీఎస్పీ శ్రావణి ఆధ్వర్యంలో చోడవరం సీఐ పీ.అప్పలరాజు, ఎస్ఐలు బి.నాగ కార్తీక్, బి.జోగారావు, సిబ్బంది ఆధునిక సాంకేతిక సహకారంతో విజయవంతంగా నిర్వహించారని, ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# మాడుగుల లో వాడివేడిగా మండల సర్వ సభ్య సమావేశం




**వి మాడుగుల, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం సర్వసభ్య సమావేశంలో వాడివేడిగా జరిగింది మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో ఎంపీడీవో కొంకె అప్పారావు తహశీల్దార్ కే రమాదేవి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు వైస్ ఎంపీపీ పొలిమేర విజయలక్ష్మి శ్రీనివాసరావు ఈవో జీవీఎస్ గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు సమావేశానికి ముందుగా ఇటీవలే కే జే పురం ఎంపిటిసి బీశెట్టి శ్రీనివాసరావు అకస్మాత్తు మరణం పై రెండు నిమిషాలు మౌనం పాటించి సమావేశం ప్రారంభించారు దసలవారీ గా సమీక్ష లొ ఏవో వ్యవసాయ అధికారి ఎం అనసూయను నిధులు సరిగా నిర్వహించలేదని ఎం కోటపాడు సర్పంచ్ సేనాపతి గంగాధర్ సభలో వ్యవసాయ అధికారిని నిలదీశారు మా గ్రామాల్లో ఈక్రాప్ ఎంతవరకు అయింది యూరియా గత సంవత్సరం ఎంత వచ్చింది ఈ సంవత్సరం ఎంత వచ్చింది ఎంతమంది రైతులకు డిస్ట్రిబ్యూషన్ చేశారు వరి ఎంత సాగులొ ఉంది చెరుకు ఎంత సాగులో ఉందిఅని ఆయన వ్యవసాయ అధికారిని నిలదీశారు అదేవిధంగా రెండు గ్రామాలు ఈ క్రాప్ కాలేదని వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు హౌసింగ్ ఏ ఈ నాయుడు మాట్లాడుతూ 30 9 2025 నా జగనన్న కాలనీ నీ ఎన్టీఆర్ కాలనీగా జీవో వచ్చిందని ఆయన అన్నారు ఆ జీవోను ఎంపీటీసీ పెదబాబు చూపించమని అడగగా వెంటనే ఆ జీవో ఆయన సభ్యులకు హౌసింగ్ ఏఈ నాయుడు చూపించారు సభ్యులు పలు సమస్యలపై సభలో కొంత సమయం వాడివేడిగా వాదాపు వాదాలు సభ్యుల మధ్య జరిగాయి ఎంపీపీ రాజారాం సభ్యులు కు సర్ది చెప్పి సమావేశం యధావిధిగా ముందుకు కొనసాగించారు ఈ సమావేశంలో అన్ని శాఖ అధికారులు ఎడ్యుకేషన్ హౌసింగ్ ఎనర్జీ ఎస్ ఫైర్. ఆర్ అండ్ బి ఎలక్ట్రికల్ ఆర్డబ్ల్యూఎస్ ఐసిడిఎస్ పంచాయతీ రాజ్ వివిధ శాఖ అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు కోపరేటివ్ అధ్యక్షులు కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు



**అనకాపల్లి, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ బాలికా దినోత్సవం వారోత్సవాలు అక్టోబర్ 11 నుండి 18 వరకు జరుగుతున్నందున వాటిని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం 3 గంటలకు అనకాపల్లి పట్టణ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి, డా.ఎం.హైమవతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి మాట్లాడుతూ బాలికలు శారీరకంగానూ, మానసికంగానూ, సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాలలనూ ముందంజలో ఉండాలని, వారిపై లింగ వివక్షత చూపరాదని, సేవ్ గర్ల్ చైల్డ్ భావనతో ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని, బాలికల, బాలుర నిష్పత్తి సమానంగా ఉండేలా చూడాలని తెలియజేశారు. బాలికలకు తమ హక్కుల పట్ల అవగాహన కల్పించడానికి లింగ వివక్షత రూపుమాపడానికి, మహిళా సాధికారత కోసం పోరాటం అనేది బాలికాదినోత్సవం యొక్క ముఖ్య లక్ష్యమన్నారు. ఈ ఏడాది నేనే అమ్మాయిని, నేనే నడిపించే మార్పుని, ఆడపిల్లలను పుట్టనిద్దాం, బతకనిద్దాం, ఎదగనిద్దాం అనే నినాదంతో ప్రజలలో చైతన్యం తీసుకురావాలని తెలియచేసారు. జిల్లా లేప్రోసి, టీబీ అధికారి డాక్టర్ స్వప్న మాట్లాడుతూ బాలికలలో పోషకాహార లోపం, మానసిక ఆరోగ్యం (ఒత్తిడి, గృహ హింస, పనిభారం), లైంగిక ఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులు అవగాహన కలిగివుండాలని తెలిపారు. అలాగే డీఐఓ డాక్టర్ కె.చంద్ర శేఖర్ దేవ్ మాట్లాడుతూ స్త్రీలకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలని, బాల్య వివాహాలను అరికట్టాలని, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కల్పించాలని తద్వారా కుటుంబ, సమాజ, దేశాభివృద్ధి సాధ్యపడుతుందని, కనుక ప్రతీ ఒక్కరూ బాలికల ఆరోగ్యాన్ని సంరక్షించే బాధ్యతను కలిగిఉండాలని తెలియజేశారు. హై స్కూల్ హెడ్ మాస్టర్ రుధిర రాణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్ట పడిచదవాలని, క్రమశిక్షణతో ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డెమో రమణ, హెచ్ఈ. రమణమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న నాయకులు పై గృహనిర్బంధం దుర్మార్గం చర్య సిపిఎం




**నర్సీపట్నం, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలో మత్స్కార్లు బల్క్ డ్రగ్ పార్కు వద్దని 20 రోజులు పై నుండి ఆందోళన చేస్తున్న మత్స్కార్లకు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం అప్పలరాజు వారితో కలిసి నిరసనలో పాల్గొన్నారు వారం రోజుల నుండి గృహనిర్బంధం చేయడం ప్రభుత్వానికి సరైన పద్ధతి కాదని సిపిఎం నేత ఈ రెల్లి చిరంజీవి అన్నారు ప్రజాభిప్రాయ సేకరణ జరిగినప్పుడు అధికారులు ముందు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు మత్స్కార్లు మాకు ఆ పార్కు వద్దని చెప్పిన ప్రభుత్వం ప్రజలు మత్స్కార్లు చెప్పిన వినకుండా ముందుకు వెళ్లడంతో గత 20 రోజుల నుండి నిరసన తెలియజేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారికి మద్దతు ఇచ్చిన వారిని గృహనిర్బంధం చేయడమేంటని అన్నారు తక్షణమే ప్రభుత్వం మత్స్యకారులకు హాని కలిగించే బల్క్ డ్రగ్ పార్క్ ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలని గ్రహణం బంధం చేసిన వారిని విడుదల చేయాలని ఇటువంటి నిర్బంధంలో వెంటనే ఆపాలని నర్సీపట్నంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో సమస్యలు పరిష్కరించాలి

**– పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేసిన చైర్మన్ నరసింహమూర్తి**

**దేవరాపల్లి, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** మండలంలోని తెనుగుపూడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలకు నిరంతర విద్యుత్తు సౌకర్యం కల్పించాలని గురుకులం పాఠశాల ఛైర్మన్ ఇరట నరసింహమూర్తి కలెక్టర్‌కు పిజిఆర్ఎస్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. విద్యుత్తు సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో రాత్రి వేళల్లో విద్యుత్తు అంతరాయం కలిగినప్పుడు పిల్లలు ఇబ్బంది పడుతున్నారన్నారు. మెయిన్ గేట్ నుంచి సీసీ రోడ్డు నిర్మాణ పనులు నిర్వహించాలని, మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్ సదుపాయాలు మరింత మెరుగుపరచాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.



# దేవరాపల్లి పెట్రోల్ బంకు ఆకస్మిక తనిఖీ

**దేవరాపల్లి, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని రెల్లి పేట సమీపంలో ఉన్న పెట్రోల్ బంకును తహసీల్దార్ పి. లక్ష్మీదేవి, సి ఎస్ డి టి రవి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. బంకు నిర్వహణ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు, ఉచిత ఎయిర్, వినియోగదారులు ఫిర్యాదు చేయడానికి ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం రికార్డులను, వినియోగదారులకు అందించే పెట్రోల్ కొలతలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, సి ఎస్ డి టి మాట్లాడుతూ బంకు నిర్వహణలో భాగంగా నియమ నిబంధనలు తప్పక పాటించాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# కొత్తూరు లో దండెత్తిన దళితులు



**– తహసీల్దార్ కు మద్దత్తు గా నిరసన ర్యాలీ**

**కొత్తూరు, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** తహసీల్దార్ బాలకృష్ణ కు మద్దత్తు గా మండలం లోని దళితులు నిరసన ర్యాలీ నిర్వహించారు.ఫీజుబులిటీ సర్టిఫికెట్ కువచ్చిన బలద గ్రామానికి చెందిన మహిళ కమలమ్మ తహసీల్దార్ పై దౌర్జన్యం చేసిన సంఘటన పై చర్యలు తీసుకోవాలని దళితనేతలు డిమాండ్ చేశారు.తప్పుడు ఆరోపణలు చేసి భౌతిక దాడులు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దౌర్జన్యం చేసిన మహిళ ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న ఇంటికి ఫీజుబులిటీ సర్టిఫికెట్ ఇవ్వాలని దరకాస్తు చేయగా తహసీల్దార్ నిరాకరించినందుకు దాడి చేశారని ర్యాలీ నిర్వాహకులు ఆరోపించారు. ర్యాలీ అనంతరండియస్పి లక్ష్మణరావుకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టోంపల తిరుపతిరావు, చుక్కా రాంబాబు, పి నాగభూషణరావు, ఉద్యోగ సంఘ నేతలు అల్లు తిరుపతి రావు,గిరీష్ పట్నాయిక్ ఇప్పిలి జానకి రామయ్య, ప్రజా సంఘ నేతలు సిర్ల ప్రసాదరావు టి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల పై వైసీపీ ది కపట ప్రేమ



**కొత్తూరు, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వ హయాంలో దళితులు పై దాడులు ఎక్కువ గా జరిగాయని మండల దేశం నేతలు ధ్వజమెత్తారు. కొత్తూరు మండల ప్రధాన కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దళితుల పై దాడులు ఎక్కువయ్యాయని వైసీపీ నేతలు చెప్పడం హాస్యాస్పదం ఉందని దేశం నేతలు ఏద్దేవా చేశారు. వైసీపీ యమ్మల్సీ దళిత డ్రైవర్ ను హత్య చేసి డెలివరీ చేసిన ఘనత వైసీపీదే నని వారు ఆరోపించారు. అదేవిధంగా దళిత జడ్జి రామకృష్ణ పై వేధింపులు, చేయడం వైసీపీ నేతలకు గుర్తు లేదా వారు ప్రశ్నించారు. దళిత హెూం మంత్రి వంగల పూడి అనిత పై తప్పుడు ప్రచారం చేసిన ఘనత వైసీపీ నేతలది కాదా అన్నారు. తహసీల్దార్ బాలకృష్ణ, వెలుగు ఎపి యం ఎవరో కొంతమంది దాడి దాడి చేస్తే కూటమి నేతలను ఆపాదించడం సబబు కాదన్నారు. ఈ దాడిని కండిస్తున్నామని దేశం నేతలు తెలిపారు.సమావేశం లో మండల పార్టీ అధ్యక్షులు ఎ మాధవరావు,కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మాతల గాంధీ, ఎ అరుణ్ కుమార్,చింతాడ కోటేశ్వరరావు,సర్పంచ్ యల్ భగవాన్ దాసు,నూలు వీర భద్ర స్వామి, వి ప్రసాదరావు,అరుబోలు దశరద రావు, సి హెచ్ రాము తదితరులు పాల్గొన్నారు.

# బాలియాత్రకు ఎమ్మెల్యేలకు ఆహ్వానం



**నరసన్నపేట, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగం లో నవంబర్ 9 నుండి నిర్వహించనున్న బాలియాత్ర కార్యక్రమానికి నరసన్నపేట ఆమదాలవలస ఎమ్మెల్యేలను ఆలయ నిర్వహణ కమిటీ ఆహ్వానించింది. ఈ మేరకు కమిటీ సభ్యులు సోమవారం నరసన్నపేట ఎం.ఎల్.ఎ బగ్గు రమణ మూర్తి, అమదాలవస ఎం.ఎల్.ఎ కూన.రవికుమార్ లను కలిసి నవంబర్ 9వతేది నుండి జరగబోయే బాలీ యాత్ర లో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఇరువురు ఎం.ఎల్ .ఎలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ ఆధికారిక కార్యక్రమంగా నిర్వహించడానికి కృషి చేస్తామని ఇరువురు ఎం.ఎల్.ఎ లు తెలియజేసారు కలింగ సామ్రాజ్య పూర్వ అచారమైన బాలియాత్ర ని విశేషంగా నిర్వహించడానికి పూర్తి సహాయ సహకారాన్ని అందిస్తామని తెలియజెసారు ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ టి.సతీస్ కూమార్ ఎంపిటిసి. కరుకోల హరిప్రసాద్. మార్కెట్ కమిటీ చైర్మన్ టి.బలరాం బాలియాత్ర కమిటీ సభ్యులు రమణమూర్తి .గుంట.సింహచలం శ్రీనివాసరావు జనార్ధన్. అర్చక సంఘం అద్యక్షుడు శేషాద్రి వెంకటాచలం. అర్చకులు కోండయ్య శాస్త్రీ దనుంజయ పాల్గొన్నారు.

# భూ బకాసురుల నుంచి రక్షించాలని రైతుల ఆవేదన

**అనంతగిరి, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** అనంతగిరి మండల కేంద్రంలో భూ బకాసురులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. నాన్ షెడ్యూల్ ఏరియాలు అయినా బీంపోలు, గుమ్మ కోట, గరుగుబిల్లి, నరసింహారాజపురం, రొంపెల్లి పంచాయతీలలో రైతులకు భయభ్రాంతులకు గురిచేసి,తప్పుడు డాక్యుమెంట్లను సృష్టించి పాత డాక్యుమెంట్లను వారు తీసుకొని,ఆ డాక్యుమెంట్లో తప్పుడుగా వ్రాయించి కుటుంబంలో ఎవరైనా,చనిపోతే అదునుగా చూసి అప్పుడు చనిపోయిన వారు విక్రయించరని బుకాయించి దందాకు పాల్పడుతున్నారు. నిరుపేద కుటుంబాలైన వారిని అధికారులు రక్షించి.పాత డాక్యుమెంట్లు ఎవరి దగ్గరైనా ఉంటే అధికారులు స్వాధీనం చేసుకుని. పేదలకు న్యాయం చేకూర్చాలని పలువురు ముఖ్యులు కోరుచున్నాను.

# గురుకులంలో సమస్యలు పరిష్కరించాలి

**– పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేసిన చైర్మన్ నరసింహమూర్తి**

**దేవరాపల్లి, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** మండలంలోని తెనుగుపూడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలకు నిరంతర విద్యుత్తు సౌకర్యం కల్పించాలని గురుకులం పాఠశాల చైర్మన్ ఇరట నరసింహమూర్తి కలెక్టర్‌కు పిజిఆర్ఎస్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. విద్యుత్తు సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో రాత్రి వేళల్లో విద్యుత్తు అంతరాయం కలిగినప్పుడు పిల్లలు ఇబ్బంది పడుతున్నారన్నారు. మెయిన్ గేట్ నుంచి సీసీ రోడ్డు నిర్మాణ పనులు నిర్వహించాలని, మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్ సదుపాయాలు మరింత మెరుగుపరచాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.



# ఈ ఖరఫ్ సీజన్ లో రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు లక్ష్యం

**– ధాన్యం కొనుగోలు పై రైతులకు భరోసా కల్పించాలి**

**– రైతులకు నష్టం జరుగరాదు, రైతులకు అండగా కూటమి ప్రభుత్వం**

**– రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్**

**శ్రీకాకుళం, అక్టోబరు 13, మేజర్‌న్యూస్:** 2025-26 ఖరీఫ్ సీజన్ లో రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షలు మైట్రక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యమని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఖరీఫ్ సీజన్ - 2025-26 ధాన్యం కొనుగోలు పై ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సమావేశానికి సంబంధించి జాయింట్ కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో ఆయన పౌర సరఫరాల శాఖ కమీషనర్ సౌరబ్ గౌర్, పౌర సరఫరాల సంస్థ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ మనజిర్ జిలాని సమూన్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ లతో కలిసి ఆయన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నష్టం జరుగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. కష్ట కాలంలో రైతులకు అండగా ఉండి, రైతులకు భరోసా కల్పించాలన్నారు. టార్పాలిన్స్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల నుంచి 48 గంటల్లోనే ప్రభుత్వం రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే జిల్లా యంత్రాంగం కలెక్టర్, జెసిలతో మాట్లాడాలని, రాష్ట్ర కార్యాలయం సమస్యలుపై వెసులుబాటు కల్పిస్తుందన్నారు. జెసిలు దృష్టి సారించి హాట్ స్పాట్ లు గుర్తించాలని ఆదేశించారు. సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, ఎప్పటికప్పుడు టెలీకాన్ఫరెన్స్ లు ఏర్పాటు చేయాలన్నారు. గోనె సంచులు, రవాణాల పై దృష్టి సారించి జిపియస్ తప్పకుండా ఉండాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలును ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని ఆదేశించారు. భారత దేశంలో లేని విధంగా రైతు వాట్సాప్ ద్వారా ధాన్యం విక్రయాలు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు నష్టం కలుగ కుండా చూడాలని, తూకంలో ఏలాంటి తప్పులు జరుగరాదని స్పష్టం చేశారు. మిల్లర్లు తప్పులు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే రాష్ట్ర స్థాయి సమావేశం జరుగుతోందన్నారు. రైతు సేవా కేంద్రాలు వద్ద తేమ చూసే మిషన్ లను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలన్నారు.. గత యేడాది రైతులకు టార్పాలిన్స్ 50 శాతం తో పంపిణీ చేయడమైనదని, ఈ యేడాది శత శాతం సబ్సిడీ తో సరఫరా చేస్తామన్నారు. అకాల వర్షాలు వస్తే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, రైతులకు నష్టం జరుగరాదని తెలిపారు. రైతులకు భరోసా కల్పించి మద్దతు ధరలు కల్పించాలన్నారు. ఎన్ ఫోర్స్ మెంట్ చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. గోనె సంచులపై జెసీలు దృష్టి సారించాలని ఆదేశించారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే మా దృష్టికి తీసుకురావాలని చెప్పారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ మాట్లాడుతూ రైతులు పండించే పంటలు రైతు సేవా కేంద్రాల్లో కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. రైతు సేవా కేంద్రాల్లో తప్ప చేస్తే వేరే ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం తరలించేందుకు ఒక్కో జిల్లాకు 5 వేల వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని, రైతు సేవా కేంద్రాలు వారీగా టార్ఫలీన్లు సరఫరా చేయనున్నట్లు చెప్పారు. గోనె సంచులు అవసరాన్ని అంచనా వేసుకొని గోనెసంచులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు పై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గోనె సంచులు, రవాణాలపై దృష్టి సారించాలన్నారు. మనజీర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ గత యేడాది చేసిన ధాన్యం సేకరణలో ఉన్న సమస్యలు పునరావృత్తం కారాదన్నారు. జిపియస్ వాహనాలు ద్వారా మాత్రమే తరలించాలన్నారు. రవాణా, గోనె సంచులు, సమస్యలు ఏమైనా ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలన్నారు.



# 2.0 జీఎస్టీ రేట్ల తగ్గింపుతో సామాన్యులకు ఊరట



**నరసన్నపేట, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గం,సారవకోట మండలం పరిధిలో రాంచంద్రపురం, జమచక్రం, సత్రం, కేలవలస, కిడిమి తదితర గ్రామల్లో నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆదేశాలు మేరకు "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" కార్యక్రమన్ని నిర్వహించిన సారవకోట మన టిడిపి అధ్యక్షులు వెంకటరమణ.ఈ సందర్భంగా కత్తిరి మాట్లాడుతూ అన్నివర్గాల వారికి కూడా సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డిఏ ప్రభుత్వం అని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు.జీఎస్టీ చట్టంలో 2.0 పన్ను సంస్కరణలు ద్వారా ఇటీవల అమలులోకి వచ్చిన పన్ను రేట్ల తగ్గింపుల ఫలితంగా అనేక వస్తువుల ధరలు తగ్గాయని దీనివల్ల ప్రజలకు ఆర్థిక భారం తగ్గి, విజయదశమి – దీపావళి పండుగలను మరింత ఆనందంగా చేసుకునే సువర్ణ అవకాశం లభించింది అన్నారు. ఈ పన్ను రాయితీలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సారవకోట మండల టిడిపి తరపున గత 15 రోజులుగా ప్రతి గ్రామంలో విస్తృతంగా డోర్ టూ డోర్ పర్యటించి ప్రజలకు జీఎస్టీ మార్పులపై స్పష్టమైన అవగాహన చేయటానికి,ధరల పారదర్శకతకు ఇలాంటి కార్యక్రమం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ విజ్ఞప్తి చేశారు.చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కిడిమి సర్పంచ్ రొక్కం చిరంజీవి, జమాచక్రం మాజీ సర్పంచ్ బోర తాతయ్య మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

## యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యం



**- టాటా కంపెనీ ఆఫర్ లెటర్లు అందించిన ఎమ్మెల్యే శంకర్**

**- ఉద్యోగం, ఉన్నత విద్యకు ప్రోత్సాహం**

**శ్రీకాకుళం, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** నగరంలోని బలగలో ఉన్న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రం బలగలో సెప్టెంబరు 27న టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మహిళా విభాగంలో ట్రైనీ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించారు. డూల్ వెట్, టాటా స్ట్రైవ్ బృందాల సహకారంతో, బలగ ఐటీఐ ప్రిన్సిపాల్, ఎమ్మెల్యే గొండు శంకర్ పర్యవేక్షణలో ఈ ఇంటర్వ్యూలు విజయవంతంగా జరిగాయి. మహిళల కోసం పర్మినెంట్ విభాగంలో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఇంటర్వ్యూలు నిర్వహించడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ కార్యక్రమంలో ఇంటర్వ్యూలు విజయం సాధించిన మహిళలకు స్థానిక విశాఖ ఏ కాలనీ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆఫర్ లెటర్లు అందజేయడం జరిగింది. ఆఫర్ లెటర్లు అందించిన ప్రతి మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మా కూటమి ప్రభుత్వం ఉద్యోగాలు కలపన దిశగా అడుగులు వేస్తుందని ప్రతి నిరుద్యోగులకి ఉద్యోగ అవకాశం కల్పించడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో శ్రీకాకుళంలో నిర్వహిస్తామని మహిళలు ఇంటికే కాకుండా ప్రతి ఒక్క పనిలో దూసుకుపోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో టాటా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సంతోష్ కుమార్ , నైపుణ్య శిక్షణ అధికారి వి రఘురాం. పాల్గొన్నారు

# విధుల్లోకి కొత్త ఉపాధ్యాయులు



అరకులోయ, అక్టోబర్13, మేజర్ న్యూస్:అరకులోయ మండలంలో కొత్త ఉపాధ్యాయులు సోమవారం విధుల్లోకి చేరారు.మెగా డీఎస్సీ 2025వ సంవత్సరంలో ఎంపికైన కొత్త ఉపాధ్యాయులు ప్రభుత్వ ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు,ఏపీఆర్ టిడబ్ల్యు గురుకుల బాలుర, బాలికల పాఠశాలలు,ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ ప్రాథమిక పాఠశాలల్లో బాధ్యతలు చేపట్టారు.రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ గత కొంతకాలంగా పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను మెగా డీఎస్సీ అభ్యర్థులతో భర్తీ చేసింది.మెగా డీఎస్సీ 2025వ సంవత్సరంలో ఎంపికైన అభ్యర్థులకు మెరుగైన విద్య బోధనపై పూర్తిస్థాయిలో శిక్షణా తరగతులు నిర్వహించి ఈనెల 910వ తేదీల్లో వెబ్ కౌన్సిలింగ్ జరిపి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసింది.రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారుల నుంచి పోస్టింగ్ ఆర్డర్లను అందుకున్న కొత్త ఉపాధ్యాయులు వారికి కేటాయించిన పాఠశాలలకు చేరి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి పాఠ్యాంశాల బోధనను ప్రారంభించారు.విధుల్లోకి చేరే ముందు కొత్త ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు,గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్,స్కూల్ కాంప్లెక్స్ మోనటరింగ్ ప్రధానోపాధ్యాయులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వంతల. త్రినాధరావు విలేకరులతో మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ పాఠశాలల్లో ఐదుగురు,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇద్దరు కొత్త ఉపాధ్యాయులు విధుల్లోకి చేరారన్నారు.అదేవిధంగా ఏపీ ఆర్ టిడబ్ల్యు గురుకుల బాలురు,బాలికల పాఠశాలలు, ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ ప్రాథమిక పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ ప్రభుత్వం భర్తీ చేసినట్లు ఆయన తెలిపారు. కొత్త ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారులు వంతల.త్రినాధ రావు,పి.భారతిరత్నం,స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు జి.వాసుదేవ్,రమేష్, మాణిక్యం,పద్మ,శ్యాంసుందర్, బలరాం,పలువురు ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

# అరకులోయలో కల్తీ మద్యంపై నిరసన



అరకులోయ,అక్టోబర్13, మేజర్ న్యూస్: అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో కల్తీ మద్యంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,గిరిజనులు, మందుబాబులు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం. మత్స్యలింగం ఆధ్వర్యంలో నారా వారి సారా వద్దు,నకిలీ మద్యంతో ప్రజల ప్రాణం తీయవద్దంటూ నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు.స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ స్థానిక పోలీస్ స్టేషన్,మండల రెవెన్యూ కార్యాలయం మీదుగా పద్మాపురం నాలుగు రోడ్ల కూడలికి సమీపంలో గల ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయం వరకు కొనసాగింది.ఈ నిరసన ర్యాలీ శాంతియుతంగా జరిగింది.ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకుడు రేగం. చాణిక్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వ పాలనలో నకిలీ మద్యం విక్రయాలు పెచ్చు మీరి పోయిందని విమర్శించారు.ఎక్కడపడితే అక్కడ నకిలీ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయని ఆయన తెలిపారు.అనంతరం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అరకులోయ,డుంబ్రిగుడ జెడ్పిటిసిలు శెట్టి.రోషిణి, చటారి.జానకమ్మ,అనంతగిరి, అరకులోయ,డుంబ్రిగుడ, ముంచంగిపుట్టు ఎంపీపీలు శెట్టి.నీలవేణి,రంజపల్లి. ఉషారాణి,బాకా.ఈశ్వరి, అరిసెల.సీతమ్మ, వైస్ ఎంపీపీ కిల్లో.రామన్న,పార్టీ అధ్యక్షులు స్వాభి.రాంమ్మూర్తి,పాంగి. పరశురాం,మజ్జి.చంద్రబాబు, పాంగి.పద్మారావు,పాంగి. అనిల్,కొర్రా. సూర్యనారాయణ,పద్మాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.సుస్మిత,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మిడి.అశోక్,పల్టాసింగి. విజయ్ కుమార్,పాంగి. చిన్నారావు,విజయ్ పాంగి, పెట్టెలి.సుక్ర,కొర్రా.రామ్,పాంగి. నరసింగరావు,జన్ని.అర్జున్, జన్ని.నరసింహమూర్తి, గుడివాడ ప్రకాష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాకి 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన' వర్తింపు

**- చిన్న సన్నకారు రైతులకు ప్రోత్సాహం**

**- అల్లూరి జిల్లా ఎంపికపై హర్షం**

**- కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు శెట్టి రాజు**



**అనంతగిరి, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** అన్నదాతలగౌరవార్థం, సుసంపన్న భారత్ నిర్మాణంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా రూ. 42 వేల కోట్లకు పైగా విలువైన వ్యవసాయ ప్రాజెక్టులను గురువారం వర్చువల్గా ప్రారంభించారని కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు మరియు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి రాజు అన్నారు. ఇందులో భాగంగా పీఎం ధన్ ధాన్య కృషి యోజన' మరియు 'పప్పు ధాన్య ఆత్మ నిర్భరత పథకం,దేశవ్యాప్తంగా వంద జిల్లాలలో అమలు చేయనున్న 'ధన్ ధాన్య కృషి యోజన' పథకానికి అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎంపిక కావడం చాలా అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా శెట్టి రాజు మాట్లాడుతూ ఆరేళ్ల పాటు అమల్లో ఉండే ఈ పథకం ద్వారా జిల్లాలో వ్యవసాయ ఉత్పాదకత పెంపులో భాగంగా కీలక మార్పులు రానున్నాయని తెలిపారు. ఈ పథకం ముఖ్యంగా పంటల మళ్లింపు, మార్పిడి విధానాల ద్వారా లాభసాటి సాగుకు ప్రోత్సాహం అందిస్తుందని, నీటి పారుదల సౌకర్యాలు మెరుగుదల, స్థిరమైన వ్యవసాయ పద్ధతుల ఆచరణపై దృష్టి సారిస్తుందని, అంతేకాక, పంచాయతీ, మండల స్థాయిలో పంట కోత అనంతర నిల్వ సౌకర్యాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నారన్నారు.దీర్ఘ స్వల్ప కాలిక రుణాల లభ్యత సులభతరం చేయడం ద్వారా రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం, గ్రామీణ వ్యవసాయ స్వరూపాన్ని మార్చడం, ఆర్థికంగా వెనుకబడిన సన్న, చిన్నకారు రైతుల్ని ఆదరించడం ద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లాలనేది ఇందులో ప్రధాన లక్ష్యం ప్రకృతి వ్యవసాయంలో అంతర పంటలు సాగుచేయడం ద్వారా సంవత్సరం అంతా దిగుబడులు సాధించవచ్చున్నారు. జిల్లా వ్యవసాయ అభివృద్ధికి రైతులందరూ సంఘాలుగా ఏర్పడి సాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి పార్టీ కార్యకర్తలు పార్టీ శ్రేణులు అందరు కూడా విషయాన్ని సంగ్రహించి ప్రతి ఇంటింటికి అవగాహనపరిచి ప్రతి రైతు లబ్ది చేకూరేలా చేయాలని కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు మరియు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి రాజు కోరారు.

# జీఎస్టీ సంస్కరణలతో అందరికీ మేలు




**అరకులోయ, అక్టోబర్13, మేజర్‌న్యూస్:** జీఎస్టీ సంస్కరణలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు అన్నారు.స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు జీఎస్టీ 2.0 పై సోమవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అవగాహన సదస్సులో విద్యార్థినులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు మాట్లాడుతూ జీఎస్టీ లో చేపట్టిన మార్పు, చేర్పుల కారణంగా పలు రకాల సరుకుల ధరలు తగ్గాయన్నారు.కేంద్ర ప్రభుత్వం కల్పించిన వెసులుబాటు వల్ల నిరుపేద కుటుంబాల్లో వస్తువుల కొనుగోలు శక్తి పెరిగిందని ఆయన చెప్పారు. జీఎస్టీ సంస్కరణలు చేపట్టిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి పేదలందరూ రుణపడి ఉండాలని పట్టాసి. చలపతిరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శశి కుమార్, అధ్యాపకులు బాలరాజు, సంధ్య,అన్నపూర్ణ, నాగేశ్వరరావు,లక్ష్మి, పలువురు బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# జీఎస్టీ రేట్ల తగ్గింపుతో సామాన్యులకు ఊరట



**శ్రీకాకుళం, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** చట్టంలో 2.O పన్ను సంస్కారణల ద్వారా ఇటీవల అమలులోకి వచ్చిన పన్ను రేట్ల తగ్గింపుల ఫలితంగా అనేక వస్తువుల ధరలు తగ్గాయని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గం కేంద్రంలో ఏర్పాటు చేసిన ర్యాలీలో భాగంగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ దీనివల్ల ప్రజలకు ఆర్థిక భారం తగ్గి, విజయదశమి %-% దీపావళి పండుగలను మరింత ఆనందంగా చేసుకునే సువర్ణ అవకాశం లభించింది అన్నారు.ఈ పన్ను రాయితీలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర జీఎస్టీ శాఖ, పరిశ్రమల శాఖ మరియు సమాచార సాంకేతికపరిజ్ఞానం శాఖ సహకారంతో ఒక ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు జీఎస్టీ మార్పులపై స్పష్టమైన అవగాహన, ధరల పారదర్శకత మరియు వ్యాపారాభివృద్ధి లక్ష్యంగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు అవగాహన ఇస్తూ పాత పద్ధతిలో కొనుగోలు కాకుండా కొత్త పద్ధతిలో కొనుగోలు అయ్యే విధంగా అమలు చేయాలని సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో హోటల్ అసోసియేషన్స్, కార్మిక శాఖ, హోల్ సేల్ విభాగ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నకిలీ మద్యం దోపిడి నివారించాలి




**నర్సీపట్నం, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యంపై వైసీపీ శ్రేణులు నిరసన చేపట్టిన నేపథ్యంలో నర్సీపట్నంలో మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు నకిలీ మద్యం అరికట్టాలంటూ నర్సీపట్నం ఎక్సైజ్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎక్సైజ్ సీఐ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో నకిలీ మద్యాన్ని తయారు చేసి ప్రజల ప్రాణాలను తీస్తున్న పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి అన్నారు. దీనికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. కల్తీ మద్యం తయారు చేసి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారన్నారు. చిత్తూరు జిల్లా ములకలచెరువు, ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో భారీ స్థాయిలో నకిలీ మద్యం తయారీ వెలుగులోకి వచ్చిందన్నారు. కేవలం పది రూపాయలకే బాటిల్ తయారు చేసి 100కు విక్రయిస్తున్నారని తెలిపారు. నర్సీపట్నంతో పాటు చుట్టు ప్రాంతాల్లో బెల్ట్ షాపుల్లో కల్తీ మద్యం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కల్తీ మద్యం విషయమై చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే సిబిఐ దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# సిబ్బంది సమయ పాలన పాటించాలి

**– కార్యాలయాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన వీసీ**

**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం సిబ్బంది సమయ పాలన పాటిస్తూ, విధులకు హాజరు కావాలని ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం భోజన విరామం అనంతరం ఆయన ఆకస్మికంగా పలు విభాగాలను తనిఖీ చేశారు. విభాగాలలో సిబ్బంది స మయ పాలన పాటించకపోవడం ఆయన దృష్టికి వచ్చింది. కార్యాలయ పనివేళల్లో సిబ్బంది తప్పనిసరిగా విధుల్లో ఉండాలని సూచించారు. పరిపాలనా భవనంలోని పలు కార్యాలయాల లో సిబ్బంది అంతంత మాత్రంగా ఉండటం, పలువురు విధులకు ఆలస్యంగా హాజరు కావడం ఆదయ దృష్టికి వచ్చుంది. సంబంధిత కార్యాలయం సూపరిండెంట్లు వీటిని ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సిబ్బంది సక్రమంగా విధులకు హాజరవుతూ పూర్తి స్థాయిలో సేవ లు అందించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# మద్యంలో "మిథనాల్" పాయిజన్

**– కల్తీ మద్యం కుంభకోణంపై సిబిఐ విచారణ జరగాలి!**

**– కల్తీ మద్యం.. బెల్ట్ షాపులు తక్షణమే అరికట్టాలి**

**– కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తిన వాసుపల్లి**



**విశాఖపట్నం, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కాం జరిగిందని హడావిడి చేసిన కూటమి నేతలు ఇప్పుడు బయట పడిన కల్తీ మద్యం స్కాం గురించి ఏమి సమాధానం చెబుతారని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ప్రశ్నించారు. నకిలీ మద్యం ప్రాణాలతో చెలగాటమా? కల్తీ మద్యం బెల్ట్ షాపులను అరికట్టాలని కోరుతూ దక్షిణ వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో జగదాంబ జంక్షన్ వద్ద వినూత్న నిరసన చేపట్టారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దక్షిణ వైయస్ఆర్సీపీ శ్రేణులతో కలిసి నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ కూటమి ఎమ్మెల్యేలు ఒక బెల్ట్ షాప్ ఏర్పాటి కోసం 9 లక్షలు వంతున వసూలు చేస్తున్నారనీ.. అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు అన్నారు. మద్యంలో మిథనాల్ 7 శాతం వుంటుంది. ఫలితంగా మందు బాబుల్లో చూపు పోవడం, లంగ్స్ దెబ్బ తినడం జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం దమ్ముంటే కల్తీ మద్యం కుంభకోణం మీద సీబీఐ విచారణకు ఆదేశించాలి అని డిమాండ్ చేశారు. ఇక పవన్ కళ్యాణ్ దేనికైనా వంద రోజుల సమయం కావాలి అంటారు అని ఎద్దేవా చేశారు. మందు బాబుల్లో పవన్ కళ్యాణ్ అభిమానులు కూడా ఉన్నారని వందేళ్లు బతకాల్సిన యూత్ 20 నుంచి 25 కే ప్రాణాలు కోల్పోతున్నారని విచారం వ్యక్తం చేశారు. మిథనాల్ అనే పదార్థం రాష్ట్రంలో ఎక్కడ వచ్చిన సరే యుద్ధ పర్మిట్ ప్రభుత్వ అనుమతులు ఉండాలి. ఏపీ ఐసీసీ ద్వారా ఇండస్ట్రియల్ అథారిటీ కి వెళ్ళాలి..లిక్కరో కలిపిదే ఈ బాటిల్ లో 40 శాతం ఇథనాల్ ఉంటాది. అదే మిథానాల్లో కలపాలంటే . పాయింట్ 7% తక్కువ సరిపోతుంది. దీనిలో చచ్చిపోయిన తేళ్ళు కలుపుతారు. దానికున్న పవర్ తాగిన వాళ్ళు పాయిజన్ తీసుకోవడంతో సమానమన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో 40 వేల బెల్ట్ షాపులను మూయించారు అని గుర్తు చేశారు. ప్రభుత్వ మద్యం విక్రయాల కారణంగా మద్యం నియంత్రణలో ఉండేదన్నారు. కానీ, కూటమి అధికారంలోకి వచ్చాక బెల్ట్ షాపులు పుట్ట గొడుగుల్లా వెలిశాయి అని మండి పడ్డారు . మద్యం మత్తులో హత్యలు, అత్యాచారాలు బాగా పారిపోయాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. కల్తీ మద్యం కారణంగా మందు బాబుల ప్రాణాలు కోల్పోయిన తర్వాత వారి కుటుంబాలకు దిక్కెవరని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో అమేజాన్ గణనీయమైన వృద్ధి



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్:** అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025లో ఆంధ్రప్రదేశ్ లోని వినియోగదారులు సెల్లర్స్ ఉత్సాహవంతంగా పాల్గొన్నారని, ఆంధ్రప్రదేశ్ లో విశేష ఆదరణ లభించిందని అమెజాన్ బజార్ ప్రోడక్ట్ బిజినెస్ హెడ్‌సమీర్ లాల్వాని తెలిపారు. సోమవారం విశాఖపట్నం ఒక హోటల్ ల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్ బ్యూటీ, నిత్యావసరాలలో శక్తివంతమైన వృద్ధి కనిపించిందన్నారు. అమేజాన్ ఇండియాకు ఆంధ్రప్రదేశ్ నుండి శ్రేణుల్లో విక్రయించే సెల్లర్స్ 23 వేల మందికి పైగా ఉన్నారని, రాష్ట్రంలో అన్ని పిన్ కోడ్స్ కు వేగంగా మరియు సౌకర్యవంతంగా అందచేయడానికి 105 కి పైగా డెలివరీ స్టేషన్స్ అమేజాన్ కి ఉన్నాయన్నారు. అక్టోబర్ 6 నుండి కస్టమర్లు అమెజాన్ డాట్ ఇన్ లో దీపావళి ప్రత్యేకం తో డీల్స్ ఆఫర్లను పొందవచ్చు ని, స్మార్ట్ ఫోన్స్ పై 40 శాతం వరకు, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్ బ్యూటీ, హోమ్ కిచెన్ అవుట్ డోర్స్ పై 80 శాతం వరకు తగ్గింపు పొందవచ్చు అని చెప్పారు. నిత్యావసరాలపై 70 శాతం వరకు తగ్గింపు పొందవచ్చు అని, టీ వీ లు గృహోపకరణాలపై 50 శాతం వరకు తగ్గింపును పొందవచ్చు అని, అమేజాన్ ఫ్రెష్, అలెక్సాతో ఇకో, ఫైర్ టీ వీ, కిండిల్ ఇంకా ఎన్నో వాటిపై 50 శాతం వరకు తగ్గింపు పొందవచ్చు అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కస్టమర్లు అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025ను ఇంతకు ముందు కంటే పెద్దగా సంబరం చేస్తున్నారన్నారు. ప్రీమియం టీవీ లు విలువైన జ్యువలరీ నుండి నిత్యావసరాలు అత్యంత సరసమైన ఉత్పత్తుల్ని అమేజాన్ బజార్ నుండి కొనుగోలు చేస్తున్నారన్నారు. జీ ఎస్ టీ ఆదాలు, బ్యాంక్ ఆఫర్లు అమేజాన్ పే రివార్డ్స్ తో పండగ షాపింగ్ ఇంతకు ముందు కంటే ఎక్కువగా మరింత సరసమైనదిగా, సౌకర్యవంతమైనదిగా బహుమానపూర్వకమైనదిగా చేస్తున్నామన్నారు. అమోఘమైన వేగాన్ని చూసిందన్నారు.